నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శనివారం 31-10-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 187 రూ॥ 6.00

నిష్పక్షపాత వార్తల నిలయం

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 31-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 187 రూ॥ 6.00

ప్రాంతీయ పార్టీల అత్యాశ... రాష్ట్రాల ప్రయోజనాలు

•తమిళనాడు లో ఉండే పార్టీలన్నీ ఆ రాష్ట్ర ప్రయోజనాలే కోరుకుంటాయి!

•రాష్ట్రాల ప్రయోజనాల ఆరాటం వున్న పార్టీలదే మనుగడ!

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888

- ఆ రాష్ట్ర హక్కుల కోసం అన్ని పార్టీలు పాకులాడతాయి.
- అవసరమైతే జాతీయ పార్టీలతో విబేధిస్తాయి.
- ఇంత వరకు జాతీయ పార్టీలకు లొంగిపోయిన చరిత్ర తమిళ పార్టీలకు లేదు.
- ఏపీలో తెలుగు దేశం, వైసీపీ అదే దారిలో నడుస్తుంటాయి.
- అలా దేశంలో అనేక పార్టీలున్నాయి.
- అందుకే ఆ పార్టీలు దశబ్దాలుగా రాజకీయాలు ఏలుతున్నాయి!
- క్షేత్ర స్థాయిలో ఇంకా బలంగా వున్నాయి!
- రాష్ట్ర ప్రయోజనాల నుంచి జాతీయ ప్రయోజనాలు అని సొల్లు చెబితే పక్కకు జరిగి పోయాయి.
- తెలంగాణ లో బి ఆర్ ఎస్ ఓడిపోవడం లో పేరు మార్పు కూడా ఒక కారణం.
- తెలంగాణ ప్రయోజనాలు పక్కన పెట్టి ఎదుగుదమనుకుంటే మునిగి పోయింది.
- కాంగ్రెస్, బీజేపీ ల పుట్టుకే జాతీయ ప్రయోజనం. -అందుకే దేశమంతా విస్తరించాయి.
- రాజకీయ అవసరాల కోసం వ్యక్తులు అధికారం కోసం పెట్టిన పార్టీలు రాష్ట్రాలలోనే వున్నాయి.
- చరిత్ర మర్చిపోతే ప్రజలు ఆ పార్టీలను పక్కన పెడతారు.
- ఢిల్లీలో ఆప్ పార్టీని జనం దూరం పెట్టారు.
- తెలంగాణ లో బిఆర్‌ఎస్ ను అధికారానికి దూరం చేశారు.
- తర్వాత అధికారం కోసం నానా యాతన పడుతుంటారు!
- ఒకప్పుడు లాలు ప్రసాద్ యాదవ్ నాకు పీఎం కావాలని వుందన్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

రాజకీయ పార్టీల ఏర్పాటులో రకరకాల అంశాలు ముడిపడి వుంటాయి. ముఖ్యంగా జాతీయ పార్టీల ఏర్పాటుకు, ప్రాంతీయపార్టీల ఏర్పాటులోనూ కొన్ని ప్రత్యేకతలు వుంటాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటులో రాజకీయం దాగి వున్నా, స్వాతంత్ర్య పోరాటమే లక్ష్యంగా ఏర్పాటైన పార్టీ. అది కూడా మన దేశానికి చెందిన నాయకుడు ఏర్పాటు చేసిన పార్టీ కాదు. ఏవో హ్యూమ్ అనే ఆంగ్లేయుడు 1885లో డిసెంబర్ 30న ఏర్పాటు చేసిన పార్టీ. తర్వాత కాలంలో అదే డబ్లుసి బెనర్జీ లాంటి వారి నాయకత్వంలో దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పాలు పంచుకుంటూ వచ్చింది. అలా దేశంలో రాష్ట్రాల ఏర్పాటు కోసం ఏర్పాటైన పార్టీలు రెండు కనిపిస్తాయి. ఒక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర సమితి(ఇప్పుడు బారత రాష్ట్ర సమితి), జార్ఖండ్ ముక్తి మోర్చా అనే రెండు పార్టీలు కనిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్‌పార్టీ ఏ ఒక్క రాష్ట్రం కోసమో ఏర్పాటైన పార్టీకాదు. ఎన్నికల కోసం ఏర్పాటైన పార్టీ అసలే కాదు. స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రజలంతా ఏకమయ్యేందుకు ఏర్పాటు చేసిన ఒక సమూహంలా ఏర్పాటైంది. అదే కాలక్రమంలో పార్టీగా అవతరించింది. 1934లో దేశంలోని ప్రావిన్సులలో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి గెలిచింది. అలా రాజకీయ ప్రవేశంతో దేశ ప్రజల మన్ననలు పొందింది. జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ఇప్పటి వరకు సాగుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా పనిచేయదు. విస్తృత ప్రయోజనాల కోసమే ఆ పార్టీ పనిచేస్తుంది. అయితే సెక్యులర్ అనే ముద్రను వేసుకోవడంతో మెజార్టీ ప్రజలైన హిందువులకు క్రమక్రమంగా దూరమౌతూ వస్తోంది. ఆ సమయంలో పుట్టిన పార్టీయే బిజేపి. బిజేపి కూడా ఏదో ఒక రాష్ట్ర ప్రయోజనం కోసం పుట్టిన పార్టీ కాదు. హిందువుల పరిరక్షణ, సనాతన ధర్మ రక్షణ, మెజార్టీ ప్రజల మేలు కోసం అంటూ బిజేపి పుట్టింది. దాంతో ఆ పార్టీ అతి తక్కువ కాలంలో దేశ ప్రజల మన్ననలు పొందింది. నిజానికి బిజేపి హిందూ పరిరక్షణ అనే సిద్దాంతంతో ఆవిర్భవించిన పార్టీ పెరిగేందుకు రామ జన్మభూమి అనే నినాదాన్ని అందుకున్న తర్వాతే దేశంలో బలమైన పునాదులు వేసుకోగలిండి. అయితే రాష్ట్రాల హక్కులు, ప్రయోజనాలతో ముడిపడి ఏర్పడిన ప్రాంతీయ పార్టీలు జాతీయ రాజకీయాల వైపు చూడకుండా వున్నవే మన దేశంలో మన గలుతున్నాయి. ఇంకా మన దేశంలో ప్రాంతీయ పార్టీలు మనుగడ సాగిస్తున్నాయంటే అవి జాతీయ ప్రయోజనాలలో భాగంగా రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడగలుగుతాయన్న నమ్మకం ప్రజల్లో వున్నంత కాలం అదికారంలోకి వస్తున్నాయి. రాజకీయంగా మనుగడ సాగిస్తున్నాయి. జాతీయ పార్టీలు రాష్ట్రాలలో పాగా వేయకుండా చూసుకుంటున్నాయి. ముందుగా తమిళనాడు రాజకీయాల విషయానికి వస్తే అక్కడ జాతీయ పార్టీలకు ఇప్పటికీ చోటు లేదు. తమిళుల సంస్కృతీ సంప్రదాయాలు కాపాడే ప్రాంతీయ పార్టీలను ప్రజలు ఆదరిస్తున్నారు. కాంగ్రెస్ లాంటి పార్టీని కూడా ప్రజలు పక్కన పెట్టేస్తూ వస్తున్నారు. ముఖ్యంగా సినీ రంగం తమిళనాడులో కీలక భూమిక పోషిస్తూ వస్తోంది.. ఆనాటి నుంచి ప్రాంతీయ పార్టీల మనుగడే కొనసాగుతోంది. ఆయా పార్టీలు ద్రవడ సంస్కృతీ సంప్రదాయలను కాపాడుకుంటూ రావడమే కాకుండా, ఆ సంస్కృతి పరమైన పేర్లతోనే పార్టీలు ఏర్పాటు చేసుకుంటూ వచ్చాయి. రాజకీయాలు సాగిస్తున్నాయి. తమిళ సంస్కృతిని దాటి వెళ్లే ధైర్యం ఏ పార్టీ నాయకులు చేయలేదు. డిల్లీ రాజకీయాల కన్నా, తమిళ రాజకీయాలు, రాష్ట్ర ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. అలా ఎన్‌జీ. రామ్‌చంద్రన్, జయలలిత, కరుణానిది, ప్రస్తుతం విజయ్‌లు కూడా పార్టీలను తమిళ సంస్కృతి రక్షణకోసమే పనిచేస్తున్నాయి. దశాబ్దాలుగా రాజకీయాలోలో డిఎంకే, ఏఐడిఎంకేలు జాతీయ పార్టీలను రాకుండా చూసుకుంటున్నాయి. ఇప్పుడు విజయ్ కూడా అదే దారిలో నడుస్తున్నారు. ఇక ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్టీఆర్ తనకు తనకు జరిగిన అవమానాన్ని తెలుగు జాతికి జరిగిందని చెప్పి, తెలుగు వారి ఆత్మగౌరవం పేరుతో రాజకీయ పార్టీ ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీఏర్పాటు చేసి తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు కూడా తెలుగు ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని చెబుతూ వస్తున్నారు. ఒక దశంలో యునెటెడ్ ఫ్రంట్ ఏర్పాటు, ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా వదులుకు న్నారు. నా రాష్ట్రానికి ఇంకా ఎంతో చేయాల్సి వుంది. నాకు నా రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్య మని రాజకీయాలు చేస్తున్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ ఇంత కాలం మనుగడ సాగిస్తూ వచ్చింది. గెలుపోటములు ఎలా వున్నా, ప్రజల్లో తెలుగుదేశం పునాదులు ఇంకా బలంగా వున్నాయి. వైఎస్ జగన్‌కూడా తన రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని అనుకోవడం వల్లనే ఆయన వైసిపి బలంగా వుంది. జనసేన అనే పార్టీ జాతీయ ప్రయోజనాలు అని చెప్పడమే ఆ పార్టీ ఎదుగుదల కష్టంగా మారింది. భవిష్యత్తులో ఆ పార్టీ వుంటుందన్న నమ్మకం లేకుండా పోతోంది. ఇక తెలంగాణ విషయానికి వస్తే కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్) ఏర్పాటు చేశారు. ఉద్యమాన్ని రాజకీయాన్ని జోడించి పోరాటం చేశారు.

- ఆర్జేడిని విస్తరించాలనుకోలేదు!
- జాతీయ పార్టీల ముందు లాలు ఎప్పుడూ తలవంచలేదు!
- అందుకే ఇప్పటి దాక ఆ పార్టీని కాపాడుకోగలుగుతున్నారు!
- ప్రాంతీయ పార్టీలకు జాతీయ ప్రయోజనాలు ముఖ్యమే.
- రాష్ట్ర ప్రయోజనాలు మాత్రం ఎప్పుడూ ప్రథమమే!

పద్నాలుగేళ్ల సుధీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ సాధించారు. ప్రజలు పదేళ్లు అధికారమిచ్చారు. టిఆర్‌ఎస్‌ను ఎప్పుడైతే బిఆర్‌ఎస్ పార్టీగా కేసిఆర్ మార్చారో తెలంగాణ ప్రజలు బిఆర్‌ఎస్‌ను వదులుకున్నారు. కేసిఆర్ అంటే తెలంగాణ ఆత్మ అని జనం నమ్ముతూ వచ్చారు. ఎప్పుడైతే కేసిఆర్ తెలంగాణ రాజకీయాలనుంచి దేశ రాజకీయాల్లోకి వెళ్తున్నారనే మాట వినగానే ఆయనకు మద్దతు ఉపసంహరించుకున్నారు. బిఆర్‌ఎస్‌ను ఓడించారు. అలా జాతీయ రాజకీయాల వైపు చూడాలని చూసిన నాయకులను సరిగ్గా అదే సమయంలో ఆయా రాష్ట్రాలప్రజలు దూరం పెట్టారు. బిహార్‌కు చెందిన నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఒక సమయంలో పార్లమెంటులో నాకు ప్రధాని కావాలని వుంది. అని అన్నారు. అప్పటి నుంచి బిహార్ ప్రజలు ఆర్జేడిని పక్కన పెట్టేశారు. జేడియూను ఆదరిస్తూ వస్తున్నారు. నితీష్‌ను ముఖ్యమంత్రిని చేస్తూ వచ్చారు. ఇప్పటికి కూడా నితీష్ రాజకీయమే సాగుతోంది. అయితే లాలూ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నా బిహార్‌లో బలమైన పాత్రలే ఆర్జేడీపోషిస్తోంది తప్ప , అదికారంలోకి రాలేదు. ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో బహుజనసమాజ్ వాది పార్టీ అనేది ఒక విప్లవమనే చెప్పాలి. మాయావతి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఉత్తర ప్రదేశ్‌లో తిరుగులేని ఎదరులేని రాజకీయాలు చేశారు. ఎప్పుడైతే మాయావతి ప్రధాని రేసులో వున్నారనే ప్రచారం జోరందుకోవడంతో ప్రజలు బిఎస్పీని పక్కన పెట్టి ఎస్పీని ఆదరిస్తూ వచ్చారు. ఉత్తర ప్రదేశ్‌లో బిఎస్పీ మూడో స్థానానికి పరిమితమైపోయింది. తర్వాత ఎదగిన ఎస్పీ ములాయం సింగ్ యాదవ్ రెండు సార్లు సిఎం. అయ్యారు. ఆయన వారసుడు అఖిలేష్ యాదవ్ ఒకసారి సిఎం. అయ్యారు. ఆయన ఉత్తర ప్రదేశ్ రాజకీయాలను శాసిస్తూ వున్నారు. ఆయన జాతీయ రాజకీయాల మీద దృష్టిపెట్టినా, ప్రధాని రేసులో వున్నట్లు ఎప్పుడూ చెప్పుకోలేదు. తనకు ఉత్తర ప్రదేశ్ రాజకీయాలే ముఖ్యమని చెబుతున్నారు. అందుకే రెండు సార్లు ఓడిపోయినా బలంగా వున్నారు. ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమాను కనబర్చుతున్నారు. ఇక జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం పుట్టిన పార్టీ జార్ఖండ్ ముక్తి మోర్చా. ఆ పార్టీ ఏర్పాటై నాటి నుంచి రాష్ట్ర సాధన, పాలనలోనే వుంటూ వస్తోంది. రాష్ట్ర ప్రయోజనాలను ఒక ప్రాంతీయపార్టీ కాదనుకుంటే మనుగడ సాగించిన ధాఖలాలు లేవు. డిల్లీలో మూడు సార్లు అధికారం చేపట్టిన కేజ్రీవాల్ ఆప్‌ను జాతీయపార్టీగా రూపాంతరం చెందించాలని చూశారు. పంజాబ్‌లో ఆప్‌ను ప్రజలు ఆదరించారు. కాని డిల్లీలో కేజ్రీవాల్‌ను ప్రజలు ఓడించారు. కేజ్రీవాల్ డిల్లీ రాజకీయాలనుంచి దూరం జరగాలనుకోవడంతో, ప్రజలు ఆయనను దూరం పెట్టారు. ఇదే ప్రాంతీయపార్టీలకు జాతీయ పార్టీలకు వున్న తేడా? ఏ ప్రాంతీయపార్టీ అయినా జాతీయ పార్టీ అయితే మరో కాంగ్రెస్ అవుతుందని జనంలో ముద్ర పడిపోయింది. అందుకే జాతీయ విస్తృత ప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకున్న పార్టీలను దేశం ఆదరిస్తోంది. అందుకే బిజేపి గెలుస్తోంది. కాంగ్రెస్ ఆ తర్వాత వుంది. ఇతర పార్టీలు నేల విడిచి సాము చేయాలనుకుంటే మొదటికే మోసం వస్తోంది???



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2026

మీ
కట్టా రాఘువేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

నేటిధాత్రి®

తెలుగు వార్తా పత్రిక

22ND ANNIVERSARY

శనివారం 31-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 187 రూ॥ 6.00

అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల

46.85 లక్షల రైతు కుటుంబాల ఖాతాల్లో నగదు జమ.. రాష్ట్ర వాటా రూ.2,234.03 కోట్లు

అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధులు విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు రెండో విడత ఆర్థిక సాయం అందించనున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,234.03 కోట్లను విడుదల చేసింది.
రెండో విడతలో ఒక్కో రైతు కుటుంబానికి రూ.7,000 చొప్పున అందనుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.2,000 చొప్పున జమ చేయనున్నాయి. కేంద్రం నుంచి పీఎం కిసాన్ 24వ విడత నిధులు కూడా విడుదలయ్యాయి.
ఏటా అర్హులైన రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000, కేంద్రం రూ.6,000 కలిపి మొత్తం రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తున్నాయి. సాంకేతిక కారణాలతో నగదు జమలో ఆలస్యమైతే సంబంధిత ఖాతాల్లో విడతలవారీగా జమ కానుంది.

ఏదులాపురానికి మరో రూ.100 కోట్ల నిధులు!

ఇప్పటికే రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు.. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం: మంత్రి పొంగులేటి

ఖమ్మం, నేటిధాత్రి:
ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు కేటాయించామని, మరో రూ.100 కోట్లు మౌలిక సదుపాయాల కోసం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. శుక్రవారం సింగరేణి కాలనీలో రూ.4.96 కోట్లతో సీసీ రోడ్లు, కోట నారాయణపురం నుంచి కోదాడ రోడ్డును కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్రంలో అర్హులైన పేదలకు మూడు, నాలుగో విడతల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు అందిస్తున్నామని, ఇప్పటికే 8 లక్షల ఇళ్ల కోసం రూ.40 వేల కోట్లు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టీఎస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మద్దినేని స్వర్ణకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల కోట్ల భూమికి సుప్రీం రక్షణ!

మియాపూర్ 550 ఎకరాలు ప్రభుత్వానివే!

కబ్జాదారుల ఆశలపై సుప్రీంకోర్టు తీర్పుతో నీళ్లు.. ప్రభుత్వానికి చారిత్రాత్మక విజయం

- కొండాపూర్‌లో రూ.3,600 కోట్ల విలువైన 36 ఎకరాల భూమిపై హైకోర్టు తీర్పు
- మంచిరేవులలో 143 ఎకరాలు.. సాహెబ్‌నగర్ కలాన్‌లో 140 ఎకరాల భూముల రక్షణ
- భూపాలపల్లిలో 106 ఎకరాలు..భద్రాద్రి కొత్తగూడెంలో 600 ఎకరాల అటవీ భూమికి భరోసా
- భూములను తిరిగి కబ్జాల బారిన పడకుండా పటిష్ట చర్యలు
- రక్షించిన భూములను ప్రజాప్రయోజనాలకు వినియోగించేందుకు ప్రభుత్వ కార్యాచరణ
- దళిత,గిరిజన,ఆదివాసీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
- ఇందిరమ్మ ఇళ్లు, విద్య, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల వినియోగం
- భూముల విక్రయం, నిధుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం
- ధరణి ముసుగులో రెవెన్యూ రికార్డుల తారుమారుపై సీఎం వ్యాఖ్యలు
- ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు మూడేళ్లుగా న్యాయపోరాటం

- రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా సర్వోన్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పు
- మియాపూర్ సర్వే నంబర్లు 100, 101లోని 550 ఎకరాలపై సర్కారుకే సర్వహక్కులు
- భూమి విలువ దాదాపు రూ.50 వేల కోట్లు.. పరిరక్షణకు అధికారులకు సీఎం ఆదేశాలు
- రాష్ట్రవ్యాప్తంగా రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూములను కాపాడుకున్నాం
- ఏడు ప్రధాన ప్రాంతాల్లో న్యాయపోరాటంతో ప్రభుత్వ భూములకు రక్షణ
- కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలు.. మామిడిపల్లిలో 450 ఎకరాల భూముల పరిరక్షణ

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు జరుగుతున్న న్యాయపోరాటంలో కీలక మైలురాయి నమోదైంది. రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101 పరిధిలో ఉన్న 550 ఎకరాల భూమిపై సర్వహక్కులు ప్రభుత్వానికే చెందుతాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దాదాపు రూ.50 వేల కోట్ల విలువైన ఈ భూమిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడుకోవడం తెలంగాణ ప్రజల విజయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన పార్లమెంట్ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. తీర్పు నేపథ్యంలో భూములను రక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

రూ.1.50 లక్షల కోట్ల భూములకు రక్షణ

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూముల పరిరక్షణకు న్యాయస్థానాల్లో సమర్థవంతంగా పోరాడుతున్నామని సీఎం తెలిపారు. ఇప్పటివరకు దాదాపు రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడినట్లు పేర్కొన్నారు. మియాపూర్‌తో పాటు రాష్ట్రంలోని ఏడు ప్రధాన ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ, అటవీ భూములపై న్యాయపోరాటం చేసి ప్రభుత్వానికి అనుకూలంగా ఫలితాలు సాధించినట్లు వివరించారు. ప్రభుత్వ భూములను కాపాడి వదిలేయడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో మళ్లీ కబ్జాలకు గురికాకుండా శాశ్వత రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ధరణి ముసుగులో భూముల కొల్లగొట్టే యత్నాలు

తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాద్ పరిసరాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నాలు జరిగాయని సీఎం ఆరోపించారు. ధరణి ముసుగులో రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడం, అధికారులపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా ప్రభుత్వ భూములను సొంతం చేసుకోవాలని చూశారని పేర్కొన్నారు. మియాపూర్‌లోనూ కాలనీల పేరుతో 550 ఎకరాల సర్కారు పోరంబోకు భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు, పెట్టుబడిదారులు ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారని వివరించారు. గత మూడేళ్లుగా న్యాయవాదులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ కోర్టుల్లో బలమైన వాదనలు వినిపించామని తెలిపారు.

ఏడు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములకు భరోసా

ఐఎంజీ భూములను కొట్టేయాలన్న ప్రయత్నాలను న్యాయపోరాటంతో అడ్డుకున్నామని సీఎం వెల్లడించారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలు, మామిడిపల్లిలో 450 ఎకరాల భూములను న్యాయస్థానాల్లో పోరాడి కాపాడుకున్నట్లు చెప్పారు. హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ కలాన్‌లో సర్వే నంబర్ 201లోని 140 ఎకరాల భూమిపై రాష్ట్రానికి, అటవీ శాఖకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లు వివరించారు.
శేరిలింగంపల్లి మండలం కొండాపూర్‌లో సర్వే నంబర్ 59లోని 36 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరగగా ప్రభుత్వం అడ్డుకుందని తెలిపారు. దాదాపు రూ.3,600 కోట్ల విలువైన ఈ భూమిపై 2025 సెప్టెంబర్ 3న హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, అనంతరం భూమిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

మంచిరేవులలో పోలీస్ స్కూల్‌కు 50 ఎకరాలు

గండిపేట మండలం మంచిరేవులలో సర్వే నంబర్ 393లోని 143 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడుకున్నామని సీఎం తెలిపారు. మూసీ రివర్‌ఫ్రంట్‌ను ఆనుకొని, గ్రేహౌండ్స్ ప్రాంతంలో ఉన్న ఈ భూమిలో 50 ఎకరాలను యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కోసం కేటాయించినట్లు వెల్లడించారు. హయత్‌నగర్, కొండాపూర్, మంచిరేవులతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

అటవీ భూములపైనా న్యాయపోరాటం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రూ.400 కోట్ల విలువైన 106 ఎకరాల అటవీ భూమిని ఒక రాజకీయ నాయకుడికి అప్పగించే ప్రయత్నం జరిగిందని, సుప్రీంకోర్టులో పోరాడి ఆ భూమిని కాపాడుకున్నామని సీఎం పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 600 ఎకరాల అటవీ భూమిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నించగా న్యాయస్థానాల్లో పోరాడి రక్షించామని తెలిపారు. అటవీ శాఖకు చెందిన భూములను తిరిగి ఆ శాఖకు, రెవెన్యూ శాఖ భూములను రెవెన్యూ శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పేదల సంక్షేమానికి భూముల ద్వారా నిధులు

ప్రభుత్వం రక్షించిన భూములను ప్రజాప్రయోజనాల కోసం వినియోగించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. వనరుల సమీకరణ కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం భూముల విక్రయం, వాటి ద్వారా సమకూరే నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధ్యయనం చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధి, నిరుపేదలకు నాణ్యమైన విద్య, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, నీటిపారుదల ప్రాజెక్టులు, ఇతర ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఈ నిధులను వినియోగించే అంశాలపై దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రభుత్వ ఆస్తులు కొద్దిమంది చేతుల్లోకి వెళ్లకుండా కాపాడి, వాటి ప్రయోజనాలు రాష్ట్ర ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ భూముల కోసం.. రాజీలేని పోరాటం!

కంచ గచ్చిబౌలి నుంచి మియాపూర్ వరకు.. సుప్రీంకోర్టులో వరుస విజయాలు!

సీఎం రేవంత్ ప్రత్యేక పర్యవేక్షణలో భూ పరిరక్షణకు పటిష్ట చర్యలు

- రెండు దశాబ్దాల భూ వివాదాలకు న్యాయపోరాటంతో తెర
- మియాపూర్ 550 ఎకరాలపై ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు
- కంచ గచ్చిబౌలి 400 ఎకరాల విషయంలోనూ ప్రభుత్వానికి కీలక విజయం
- పాత రెవెన్యూ రికార్డులు, ఆధారాల పరిశీలనతో ప్రభుత్వ హక్కుల పరిరక్షణ
- రెవెన్యూ, న్యాయశాఖల సమన్వయంతో కోర్టుల్లో బలమైన వాదనలు
- ప్రభుత్వ భూముల పరిరక్షణలో కృషి చేసిన అధికారులకు మంత్రి అభినందనలు
- ఆక్రమణలు, అక్రమ హక్కుల ప్రయత్నాలను ఉపేక్షించేది లేదు
- ప్రభుత్వ భూమి ప్రజల ఉమ్మడి ఆస్తి.. భవిష్యత్ తరాల హక్కు
- భూముల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదు: పొంగులేటి

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రభుత్వ భూముల పరిరక్షణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాజీలేని పోరాటం సాగిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి నుంచి మియాపూర్ వరకు విలువైన ప్రభుత్వ భూములపై కొనసాగిన న్యాయవివాదాల్లో రాష్ట్రానికి అనుకూలంగా తీర్పులు రావడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, దశాబ్దాలుగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న వివాదాలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు.

సీఎం ప్రత్యేక పర్యవేక్షణలో కార్యాచరణ

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ భూముల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. విలువైన భూములకు సంబంధించిన న్యాయవివాదాల పరిష్కారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రెవెన్యూ అధికారులు, న్యాయశాఖ, ప్రభుత్వ న్యాయవాదుల మధ్య సమన్వయాన్ని పెంచి సుప్రీంకోర్టు సహా వివిధ న్యాయస్థానాల్లో ప్రభుత్వ వాదనలు బలంగా వినిపించేలా చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో పర్యవేక్షణ, సమన్వయం లోపించడంతో అనేక ప్రభుత్వ భూములు దశాబ్దాల తరబడి వివాదాల్లో చిక్కుకున్నాయని, ప్రస్తుతం పాత రికార్డులు, రెవెన్యూ ఆధారాలు, న్యాయపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలిస్తూ ప్రభుత్వ హక్కులను కాపాడుతున్నామని వివరించారు.

కంచ గచ్చిబౌలిలో కీలక విజయం

ఐఎంజీ కంచ గచ్చిబౌలికి చెందిన 400 ఎకరాల భూముల వ్యవహారంలో 2003 నుంచి కొనసాగుతున్న న్యాయపోరాటంలో రాష్ట్ర ప్రభుత్వానికి కీలక విజయం లభించిందని పొంగులేటి వెల్లడించారు. 2024 మార్చి 7న తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునివ్వగా, అదే ఏడాది మే 3న సుప్రీంకోర్టు ఐఎంజీ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసిందని గుర్తుచేశారు. అయితే 2025లో ఇదే ప్రాంతంలోని అటవీ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై సుప్రీంకోర్టు ప్రత్యేకంగా సుమోటో విచారణ చేపట్టి ఆదేశాలు జారీ చేసిందని వివరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఈ పరిణామాలు కీలకమన్నారు.

మియాపూర్ తీర్పుతో మరో విజయం

తాజాగా రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101 పరిధిలోని 550 ఎకరాల భూమికి సంబంధించి సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడం మరో కీలక విజయమని మంత్రి పేర్కొన్నారు. ఈ భూముల విషయంలో ప్రభుత్వ హక్కులను నిలబెట్టేందుకు అధికారులు, న్యాయ నిపుణులు సమన్వయంతో కృషి చేశారని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా వివాదాల్లో చిక్కుకున్న విలువైన భూములను తిరిగి ప్రభుత్వానికి దక్కేలా చేయడం వెనుక అధికారుల కృషి, న్యాయపరమైన పట్టుదల ఉన్నాయని ప్రశంసించారు.

రెవెన్యూ యంత్రాంగానికి అభినందనలు

ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం న్యాయస్థానాల్లో సమర్థవంతంగా వాదనలు వినిపించి ప్రభుత్వానికి విజయాలు అందించడంలో కీలక పాత్ర పోషించిన రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులు, ప్రభుత్వ న్యాయవాదులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

పాత రికార్డుల సేకరణ నుంచి న్యాయపరమైన ఆధారాల సమర్పణ వరకు అధికారులు చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఆక్రమణలకు అవకాశం లేకుండా చూడాలని సూచించారు.

ప్రజల ఆస్తిని కాపాడటమే లక్ష్యం

ప్రభుత్వ భూమి అంటే ఏ ఒక్క వ్యక్తికో, సంస్థకో చెందిన ఆస్తి కాదని, అది రాష్ట్ర ప్రజలందరి ఉమ్మడి సంపద అని పొంగులేటి స్పష్టం చేశారు. నేటి తరంతో పాటు భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆక్రమణలకు పాల్పడినా, అక్రమంగా హక్కులు పొందేందుకు ప్రయత్నించినా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

భూ పరిరక్షణలో రాజీ ప్రసక్తే లేదు

ప్రభుత్వ భూములను కాపాడటం అంటే ప్రజల సంపదను కాపాడటమేనని మంత్రి పేర్కొన్నారు. ఆక్రమణలను అడ్డుకోవడంతో పాటు న్యాయస్థానాల్లోనూ ప్రభుత్వ హక్కులను సమర్థవంతంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కంచ గచ్చిబౌలి, మియాపూర్ భూముల విషయంలో సాధించిన విజయాలు ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు మరింత పటిష్టమైన చర్యలు కొనసాగిస్తామని, ప్రజల ఆస్తులను కాపాడే విషయంలో ఎలాంటి రాజీ ఉండదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

యువతుల అండాల అక్రమ సేకరణ గుట్టురట్టు!

- బేగంపేటలో పోలీసుల మెరుపు దాడులు.. 10 మంది యువతులు అదుపులోకి
- గర్ల్స్ హాస్టల్ ముసుగులో ఏడాదిగా వ్యవహారం?

సికింద్రాబాద్, నేటిధాత్రి:
యువతుల అండాల అక్రమ సేకరణ వ్యవహారం సికింద్రాబాద్‌లో కలకలం రేపింది. గర్ల్స్ హాస్టల్ ముసుగులో అండాలను అక్రమంగా సేకరిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. బేగంపేటలోని ప్రకాశ్‌నగర్ నక్షత్ర అపార్ట్‌మెంట్‌లో ఎస్‌ఓటీ, బేగంపేట పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన సుమారు 10 మంది యువతులను అదుపులోకి తీసుకున్నారు.

హాస్టల్ ముసుగులో అండాల సేకరణ?

అమీ నీతా గర్ల్స్ హాస్టల్ పేరుతో గత ఏడాది కాలంగా ఈ వ్యవహారం సాగుతున్నట్లు ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన యువతుల నుంచి అండాలను సేకరిస్తున్నారన్న ఆరోపణలపై విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో ఓ మహిళ పాత్ర ఉన్నట్లు అనుమానిస్తూ ఆమెను కూడా అదుపులోకి తీసుకున్నారు.

సంతాన సాఫల్య కేంద్రాలకు సరఫరా చేస్తున్నారా?

యువతుల నుంచి సేకరించిన అండాలను సంతాన సాఫల్య కేంద్రాలకు సరఫరా చేస్తున్నారా? వాటి వెనుక ఏజెంట్లు, నిర్వాహకులు ఎవరైనా ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అండాల సేకరణకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? యువతుల సమ్మతి తీసుకున్నారా? నిబంధనలు పాటించారా? అనే అంశాలపైనా ఆరా తీస్తున్నారు.

సీపీ ఆదేశాలతో ప్రత్యేక దర్యాప్తు

మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ఆదేశాలతో పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉందా? అండాల సేకరణ, సరఫరా వెనుక ఎవరున్నారు? అనే వివరాలను సేకరిస్తున్నారు. పోలీసుల పూర్తి విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

మండల పరిషత్ లో సర్వ సభ్య సమావేశం

నడికూడ,నేటిధాత్రి:
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ అధ్యక్షతన 45 రోజులకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ సీఈవో ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి హాజరయ్యారు 14 గ్రాముల సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు పలు శాఖల సంబంధిత అధికారులు హాజరయ్యారు. గ్రామాలలో ఉన్న సమస్యలను గ్రామాల సర్పంచ్ లు సంబంధిత శాఖల అధికారులకు వివరించారు వాటిని తక్షణమే పరిష్కరించాలని ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి ఆదేశాలు జారీ చేశారు. అలాగే నూతన ఎక్సైజ్ ఎస్సైని సన్మానించారు. అదేవిధంగా నడికూడ మండల పరిషత్ లో జనరల్ బాడీ సమీక్ష సమావేశం ప్రారంభమైన నాటి నుండి నేటి సమావేశానికి కూడా హాజరు కాని ఆర్ అండ్ బి శాఖ అధికారులపై గ్రామాల ప్రథమ పౌరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై తక్షణమే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు మళ్లీ నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల డీఈ లను హాజరయ్యేలా చూడాలని అధికారుల కు విన్నవించుకున్నారు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ సర్వసభ్య సమావేశంలో తహసిల్దార్ రాణి,ఎంపీ ఓ మార్గవి రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్,పలు గ్రామాల సర్పంచులు సంబంధిత శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి

➤దేశం కోసం ధర్మం కొరకు పనిచేయండి ➤సేవా భారతి ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్



చర్ల, నేటిధాత్రి:
ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని తెలంగాణ సేవాభారతి ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్ అన్నారు నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ తెలంగాణ వనవాసీ కళ్యాణ పరిషత్ సేవాభారతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామదాసు స్వాస్థ్య సేవాయాత్ర కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా చర్లలోని కొమరం భీం విద్యార్ధి నిలయంలో సేవాభారతి చర్ల మండల కార్యదర్శి కీర్తి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో శివశంకర్ మెడికోలను ఉద్దేశించి ప్రసంగించారు తెలంగాణ వ్యాపితంగా పలు జిల్లాలలో గిరిజన గ్రామాలలో సేవ చేసేందుకు 500 మంది వైద్య విద్యార్థులు ముందుకురాగా అందులో 100 మంది ఎంపికయి చర్ల మండలంలోని 10 మారుమూల ఆదివాసీ గ్రామాలలో మూడు రోజుల పాటు ఉచితంగా వైద్యం చేసేందుకు ఎంపికవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు వనవాసీ కళ్యాణ పరిషత్ 1952 లో ప్రారంభమయి నేడు దేశ వ్యాప్తంగా 27 రాష్ట్రాలకు విస్తరించి ప్రతి ఏటా ఏడు వేలమంది నిరుపేద ఆదివాసీ విద్యార్థులకు విద్యా బుద్ధులను నేర్పిస్తోందని వివరించారు మారుమూల అటవీప్రాంత గ్రామాల ప్రజలకు విద్యావైద్యం అందించేందుకు ఈ సంస్థ ఏర్పడిందని వెల్లడించారు సంస్థలో విద్యాబుద్ధులు నేర్చుకున్న వారిలో నేడు అనేక హోదాలలో స్థిరపడ్డారని వివరించారు సంస్థ ద్వారా జిల్లాలో 62 ఏకోపాధ్యాయ విద్యా కేంద్రాలను నిర్వహిస్తూ ఆదివాసీల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు పేర్కొన్నారు ఆపద సమయంలో వనవాసీ సేవాభారతి సంస్థల పనితీరు అమోఘమని తెలిపారు కరోనా సమయంలో అనేకమంది కార్యకర్తలకు సోకినా వెనుదిరగకుండా సేవలను అందించారని ఇటువంటి సేవాభావం కేవలం సంఘ్ పరివార్ లోనే ఉంటుందని వివరించారు ప్రతి ఒక్కరూ దేశం కొరకు ధర్మం కోసం పనిచేసినపుడే ఆదేశం నిలబడుతుందని ఉద్బోదించారు దేశం కోసం అనేక మంది ప్రాణత్యాగం చేసిన ఫలితంగా నేడు మనమంతా సుఖ జీవనం సాగిస్తున్నామన్నారు ఛత్రపతి శివాజి స్వామి వివేకానంద నేతాజి సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు దేశం కొరకు పనిచేసినందునే నేటికి వారిని స్మరించుకుంటున్నామని గుర్తుచేసారు సమాజం కొరకు పనిచేస్తే సమాజం మనల్ని గుర్తిస్తుందని పేదల కొరకు పనిచేసినపుడే మానవ జీవితానికి సార్ధకత ఉంటుందని పేర్కొన్నారు సమాజం కొరకు పనిచేయని వ్యక్తి జీవితం వ్యర్ధమన్నారు ప్రతి ఒక్కరూ ధైర్యంతో ముందుకు సాగి విజయం సాదించాలని అన్నారు వైద్య విద్యార్థులు ధూరాభారం అనుకోకుండా వివిద జిల్లాల నుండి మారుమూల గిరిజన గ్రామాలలో మూడు రోజలపాటు సేవలందించడం అబినందనీయమని పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ మన కొరకు కాకుండా సమాజం కొరకు పనిచేసినపుడే దేశాబివృద్ధి సాద్యమవుతుందని వైద్య విద్యార్థులు ఈ దిశగా అడుగులు వేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ నాగరాజు ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సాయి సందీప్ వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత ఖమ్మం సిద్దిపేట మహబూబాబాద్ నల్గొండ భూపాలపల్లి సూర్యాపేట రంగారెడ్డి కరీంనగర్ నిజామాబాద్ జిల్లా లకు చెందిన 100 మంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు

వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి!

- రైతులకు ఇబ్బందులు కలగొద్దు.. ధాన్యం వచ్చిన వెంటనే కొనుగోళ్లు
- 266 కేంద్రాల ఏర్పాటు.. 2.62 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం



- ఖరీఫ్ 2026-27 సీజన్‌కు కొనుగోళ్లకు అధికారుల సన్నద్ధం
- గ్రేడ్-ఏ ధాన్యానికి రూ.2,461.. సాధారణ రకానికి రూ.2,441 మద్దతు ధర
- ఏడు రకాల సన్న వడ్లకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్
- టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు సిద్ధం చేయాలి
- తాగునీరు, నీడ, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలి
- కొనుగోళ్లలో నిర్లక్ష్యం, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు
- ట్యాగ్ చేసిన మిల్లులు, గోదాములకు ధాన్యం తరలించాలి: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నేటిధాత్రి:
ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. రైతులు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి, ట్యాగ్ చేసిన మిల్లులు లేదా గోదాములకు తరలించాలని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కొనుగోళ్లపై దిశానిర్దేశం చేశారు.

266 కేంద్రాలు.. 2.62 లక్షల టన్నుల లక్ష్యం

2026-27 ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 266 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటి ద్వారా 2,62,268 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఎలాంటి జాప్యం చేయకుండా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

సన్న వడ్లకు రూ.500 బోనస్

రైతులకు కనీస మద్దతు ధర అందేలా కొనుగోళ్లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి రూ.2,441 మద్దతు ధర చెల్లించనున్నారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్న వడ్లకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందించనున్నారు. అర్హులైన రైతులకు ఈ ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అకాల వర్షాల నుంచి ధాన్యానికి రక్షణ

అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి రైతులు నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, పొట్టు తీసే పరికరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం నిల్వ, తూకం, నాణ్యత పరిశీలనలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

రైతులకు మౌలిక సదుపాయాలు తప్పనిసరి

కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల కోసం తాగునీరు, నీడ కల్పించే షెడ్లు, మరుగుదొడ్ల సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు గంటల తరబడి ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ధాన్యం కొనుగోళ్లలో అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అలసత్వం వహించినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, డీసీఓ, మార్కెటింగ్ శాఖ అధికారులు, మెప్మా పీడీ, ఆర్డీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి

ఆరు నెలల జైలు

రూ.1,500 జరిమానా విధించిన పరకాల కోర్టు

పరకాల, నేటిధాత్రి:
పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడు డోరికా కృష్ణారావుకు పరకాల కోర్టు ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.1,500 జరిమానా విధించింది. క్రైం నంబర్ 101/2015, సీసీ నంబర్ 202/2015లో ఐపీసీ 304(ఏ)సెక్షన్ కింద నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.సాయిశరత్ ఈ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కర్రు రుధిర సమర్థవంతంగా వాదనలు వినిపించారు. ఎస్ఐ దీపక్ దర్యాప్తు చేపట్టగా, ఇన్‌స్పెక్టర్ అడ్డూరి ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుల్ నాగరాజు,హోంగార్డు సారంగపాణి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు,కోర్టు ప్రక్రియతో నిందితుడికి శిక్ష పడింది.

మృతుడు సందీప్ కుటుంబానికి

10 వేల ఆర్థిక సాయం

కేసముద్రం, నేటిధాత్రి:
యూనియన్ సభ్యుడు తగురు సందీప్ కుటుంబానికి రాణి రుద్రమ దేవి యూనియన్ నుండి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. యూనియన్ సభ్యులందరూ సందీప్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మన తోటి సభ్యుడిని కోల్పోవడం చాలా బాధాకరమని, అతని కుటుంబానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.
సభ్యుడి కుటుంబానికి తక్షణ సహాయంగా పదివేల రూపాయలు అందించామని భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని యూనియన్ సభ్యులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కంచ వెంకన్న సాగర్ సంతోష్ గంధం శ్రీను అశోక్ రాములు కంకల శ్రీను యూనియన్ సభ్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లోకి

రూ.18,690 కోట్లు!

- పీఎం కిసాన్ 24వ విడత నిధులు విడుదల.. 9.34 కోట్ల మంది రైతులకు లబ్ధి
- మోడీ నాయకత్వంలోనే రైతు రాజ్యం సాకారం.. మొగుళ్లపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్‌రెడ్డి

మొగుళ్లపల్లి, నేటిధాత్రి:
రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మరోసారి అన్నదాతలకు ఆర్థిక భరోసా కల్పించిందని మొగుళ్లపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు, భూపాలపల్లి జిల్లా బీజేపీ నాయకుడు మోరే వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం గుజరాత్‌లోని బనస్కాంత నుంచి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) 24వ విడత నిధులను విడుదల చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

9.34 కోట్ల మంది రైతులకు లబ్ధి

ఈ విడతలో దేశవ్యాప్తంగా 9.34 కోట్ల మంది అర్హులైన రైతుల ఖాతాల్లోకి రూ.18,690 కోట్లను ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంలో జమ చేసినట్లు తెలిపారు. ఒక్కో రైతుకు రూ.2,000 చొప్పున నేరుగా ఖాతాల్లోకి చేరాయని పేర్కొన్నారు. 2019లో పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం రైతులకు రూ.4.47 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించిందని వివరించారు.

రైతుల సాధికారతే లక్ష్యం

గత ఏడు దశాబ్దాల్లో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రధాని మోడీ రైతులకు అండగా నిలుస్తున్నారని వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఏటా రూ.6,000 చొప్పున మూడు విడతల్లో నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ద్వారా మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా లబ్ధి చేకూరుతోందని చెప్పారు. వ్యవసాయ బడ్జెట్‌ను ఐదు రెట్లు పెంచిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌పై విమర్శలు

కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రైతుల పేరుతో రుణమాఫీ హామీలిచ్చి మోసం చేశాయని ఆయన విమర్శించారు. రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే రైతులకు మరింత న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

రైతులకు కృతజ్ఞతలు.. స్టేటస్ పరిశీలించుకోవాలి

పీఎం కిసాన్ 24వ విడత నిధుల విడుదలపై మొగుళ్లపల్లి మండల రైతుల తరఫున ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు తమ నిధుల జమ వివరాలను pmkisan.gov.in వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే బీజేపీ మండల కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

ఘనంగా జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు నిర్వహణ

విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన డీఈవో లలిత

భూపాలపల్లి, నేటిధాత్రి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ భూపాలపల్లిలో ఈ రోజు జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు ఎల్ లలిత జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను, కళాత్మక నైపుణ్యాలను, సామాజిక స్పృహను పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు జానపద కళలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.
ఈ పోటీలలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవనం, మానసిక ఆరోగ్యం, వ్యక్తుల మధ్య సంబంధాలు, విలువలు బాధ్యతాయుత పౌరసత్వం, లింగ సమానత్వం, పారిశుధ్యం, పునరుత్పత్తి ఆరోగ్యం, హింస మరియు ప్రమాదాల నుండి రక్షణ, ఇంటర్నెట్ డిజిటల్ పరికరాల సురక్షిత వినియోగం వంటి పది అంశాలపై అద్భుతమైన జానపద నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.
వివిధ మండలాల నుండి పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ, చక్కని అభినయంతో, సందేశాత్మకమైన పాటలు నృత్యాల ద్వారా సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలను అందజేశారు.
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ పోటీలలో చిట్యాల మండలానికి ప్రథమ బహుమతి గణపురం భూపాలపల్లి మండలాలకు ద్వితీయ బహుమతి వచ్చినవి వీరికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. లలిత సీఎంవో సామల రమేష్ భూపాలపల్లి ఘనపూర్ మండల విద్యాశాఖ అధికారులు దేవా, అఫ్రోజ్ మరియు స్థానిక ప్రధానోపాధ్యాయురాలు ఎన్. లక్ష్మీప్రసన్న బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, న్యాయనిర్ణేతలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎగ్జిక్యూటివ్‌ల వేతన పెంపు సాధన..

డైరెక్టర్‌కు ఘన సన్మానం!

సింగరేణి డైరెక్టర్ తిరుమలరావును సత్కరించిన సీఎంఓఏఐ ఎస్టీపీపీ శాఖ

జైపూర్, నేటిధాత్రి:
సింగరేణి సంస్థలో ఎగ్జిక్యూటివ్‌ల చిరకాల ఆకాంక్ష అయిన వేతన పెంపు సాధన కావడంతో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ విజయానికి విశేషంగా కృషి చేసిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావును సీఎంఓఏఐ ఎస్టీపీపీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎస్టీపీపీ పర్యటనకు విచ్చేసిన ఆయనకు శాఖ అధ్యక్షుడు డి. పంతులా, కార్యవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.
వేతన పెంపుతో ఎగ్జిక్యూటివ్‌లలో హర్షం
ఎగ్జిక్యూటివ్‌ల చిరకాల స్వప్నం సాకారం కావడం ఆనందంగా ఉందని సీఎంఓఏఐ ఎస్టీపీపీ శాఖ అధ్యక్షుడు డి. పంతులా పేర్కొన్నారు. ఈ వేతన పెంపు సాధనలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌కు, డైరెక్టర్ తిరుమలరావుకు, ఇతర డైరెక్టర్లకు, యాజమాన్యానికి శాఖ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
యాజమాన్యానికి కృతజ్ఞతలు
ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ కార్యనిర్వాహక సంచాలకుడు సీహెచ్. చిరంజీవి, జనరల్ మేనేజర్ సూర్యనారాయణరాజు, జనరల్ మేనేజర్ (పీసీఎస్) సుధాకర్‌రెడ్డి, ఇతర సహాయ జనరల్ మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్‌ల వేతన పెంపు సాధనపై హర్షం వ్యక్తం చేస్తూ ఈ విజయానికి సహకరించిన ప్రభుత్వానికి, సింగరేణి పాలకమండలి సభ్యులకు, యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

మియాపూర్ భూములపై సుప్రీం విజయం!

రూ.50 వేల కోట్ల ఆస్తికి ప్రభుత్వ హక్కులు.. సీఎం రేవంత్‌కు నడిగోటి రాము అభినందనలు

మొగుళ్లపల్లి, నేటిధాత్రి:
హైదరాబాద్ శివార్లలోని అత్యంత విలువైన మియాపూర్ భూముల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో అనుకూల తీర్పు రావడంపై భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నడిగోటి రాము హర్షం వ్యక్తం చేశారు. దాదాపు రూ.50 వేల కోట్ల నుంచి రూ.55 వేల కోట్ల విలువైన భూములను ప్రభుత్వానికి దక్కేలా న్యాయపోరాటం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

550 ఎకరాలపై ప్రభుత్వానికే హక్కులు

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 100, 101 పరిధిలో ఉన్న 550 ఎకరాల 39 గుంటల భూమిపై ప్రభుత్వ హక్కులను సుప్రీంకోర్టు సమర్థించిందని నడిగోటి రాము పేర్కొన్నారు. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ప్రైవేటు వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేస్తూ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు.

సీఎం చొరవతో భూముల పరిరక్షణ

ఈ సందర్భంగా నడిగోటి రాము మాట్లాడుతూ.. మియాపూర్ భూముల విషయంలో ప్రభుత్వం చేసిన న్యాయపోరాటం ఫలించిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ భూములు కబ్జాకు గురయ్యాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో న్యాయస్థానాల్లో పోరాడి విలువైన భూములను కాపాడిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ ప్రజలందరికీ సంబంధించిన విజయమని అభిప్రాయపడ్డారు.

పేదల సంక్షేమానికి భూముల ఆదాయం

ప్రభుత్వం కాపాడిన భూముల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేదల సంక్షేమానికి వినియోగించాలన్న ముఖ్యమంత్రి నిర్ణయం అభినందనీయమని నడిగోటి రాము అన్నారు. నిరుపేదలు, దళితులు, గిరిజనుల అభివృద్ధికి, విద్య, గృహ నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులకు ఈ వనరులు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

రూ.1.50 లక్షల కోట్ల భూముల పరిరక్షణ

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు దాదాపు రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు ముఖ్యమంత్రి వెల్లడించిన విషయాన్ని నడిగోటి రాము ప్రస్తావించారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం ద్వారా ప్రజల సంపదను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మియాపూర్ తీర్పు ఈ ప్రయత్నాల్లో కీలక పరిణామమని ఆయన అన్నారు.

వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిని కలిసిన వరికెల కిషన్ రావు

పరకాల,నేటిధాత్రి:
వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డి.అజిత్ రావును తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమం,పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు, మార్కెట్‌లో రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం,రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం వంటి పలు అంశాలను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా మార్కెట్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ అంశాలపై సానుకూలంగా స్పందించి రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆదేశంతో రంగంలోకి బీఆర్ఎస్ శ్రేణులు

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు షురూ!

కోదాడ, నేటిధాత్రి: వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోదాడ పట్టణంలో ఓటర్ల నమోదు కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు లక్ష్మీపురంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదాడ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో, మాజీ కౌన్సిలర్ అలవాల వెంకట్ అధ్యక్షతన ఈ ఓటు నమోదు ప్రక్రియ జరిగింది. వార్డులోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంపేట ఉపేందర్, 16వ వార్డు ఇంచార్జ్ షేక్ కరీముల్లా బాబా, 35 వ వార్డు ఇన్చార్జ్ బత్తుల ఉపేందర్, షేక్ ఖాజా, శ్రీకాంత్, క్రాంతి, బాలకృష్ణ, హుస్సేన్ గౌడ్, శివ, అలవాల రామకృష్ణ, అన్వర్ స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.

పరకాలలో మెగా క్రికెట్ టోర్నమెంట్‌కు సన్నాహాలు

సీజన్-1 పేరుతో మెగా వేలం...

పరకాల, నేటిధాత్రి: పరకాల ప్రాంతంలో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు పార్కల్ మెగా ఆక్షన్ టోర్నమెంట్ సీజన్-1 నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ టోర్నమెంట్లో భాగంగా ఆటగాళ్ల ఎంపిక కోసం మెగా వేలం నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారుల రిజిస్ట్రేషన్లు అక్టోబర్ 26 నుంచి నవంబర్ 10, 2026 వరకు కొనసాగనున్నాయి. ఆటగాళ్ల రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 200గా నిర్ణయించారు. మొదటి 150 మంది సభ్యులకు మాత్రమే అవకాశం కల్పించనున్నారు. ఒక్కో జట్టులో 15 మంది ఆటగాళ్లు ఉండేలా నిబంధనలు రూపొందించారు. ఈ పోటీల్లో విజేత జట్టుకు రూ. 50,000 నగదు బహుమతి,రన్నరప్ జట్టుకు రూ. 25,000 నగదు బహుమతి అందజేయనున్నారు. పరకాల, రేగొండ, నడికూడ, శాయంపేట మండలాలకు చెందిన క్రీడాకారులు మాత్రమే ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హులని నిర్వాహకులు వెల్లడించారు. అలాగే ఫ్రాంచైజీ తీసుకోవాలనుకునే ఆసక్తిగల వారు నిర్వాహకులను సంప్రదించి తమ ఫ్రాంచైజీని నమోదు చేసుకోవాలని కోరారు. టోర్నమెంట్‌కు వేదికగా పరకాల చింతల్ గ్రౌండ్‌ను నిర్ణయించారు.మరిన్ని వివరాలకు రాజేష్ 9502091797, చిన్ను 9676345258 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. పరకాల క్రికెట్ అభిమానులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

పరకాల, నేటిధాత్రి: జరగనున్న నల్లగొండ-వరంగల-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొచ్చు రాజు పిలుపునిచ్చారు.గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు సైతం నవంబర్ 6వ తేదీలోపు తిరిగి నూతనంగా ఓటు నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్ కోరారు.గతంలో ఓటరుగా నమోదు అయి ఉన్నప్పటికీ మరోసారి నూతనంగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని,లేనిపక్షంలో ఓటరు జాబితాలో పేరు ఉండకపోవచ్చని పట్టభద్రులకు సూచించారు. 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ లేదా తత్సమాన అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రెండో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బొచ్చు అనిల్ తెలిపారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలకమని,అర్హులైన పట్టభద్రులందరూ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బొచ్చు భరత్ చంద్ర, బొచ్చు తేజ తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాల జాబితాలో చిట్యాల మండలాన్ని చేర్చాలి.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొల్లూరు అశోక్ మాదిగ డిమాండ్.

చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండల కేంద్రము లో ఏం ఆర్ పి ఎస్ చిట్యాల మండల అధ్యక్షులు కొల్లూరి అశోక్ మాదిగ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో చిట్యాల మండలాన్ని చేర్చి,కరువు మండలంగా ప్రకటించి రైతులను నిరుపేదలను కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని, చిట్యాల మండల ఏం ఆర్ పి ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం, వర్ష భావంతో సాగు విస్తీర్ణం తగ్గడం పంటల దిగుబడితగ్గి పంటలపై పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అని చిట్యాల మండల రైతులు ఆందోళన చెందుతున్నారు నిబంధన ప్రకారం రైతులకు కూలీలకు నిరుపేదలకు, మరియు పశువులకు, పశుగ్రాసం,తాగునీటి సరఫరా , ఉపాధి హామీ పనులు కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో సహాయ చర్యలు చేపట్టి అమలు చేస్తేనే రైతులకు న్యాయం జరుగుతుంది. లేని పక్షంలో, చిట్యాల మండలఏం ఆర్ పి ఎస్ ,ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని తెలిపినారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు జేరిపోతుల ఓదేలు మాదిగ, నోముల శివశంకర్ మాదిగ, మండల నాయకులు సిరి పెల్లి తిరుపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలి

అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలి...

బీజేపీ నాయకుడు జనగాం శ్రీధర్ గౌడ్....

పరకాల, నేటిధాత్రి: పరకాల విలీన సీతారాంపురం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని బీజేపీ నాయకుడు,హైదరాబాద్ జిల్లా రవాణా,ట్రాన్స్‌పోర్ట్,ఆటోమొబైల్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు జనగాం శ్రీధర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని,ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రతి అర్హుడికి ఇల్లు మంజూరు చేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు బాధితులకు అండగా నిలవాలని,ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.రాజకీయ సెటిల్మెంట్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా అర్హులైన పేదలకు ఇళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇకనైనా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించి,అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని జనగాం శ్రీధర్ గౌడ్ డిమాండ్ చేశారు.

యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి

బీజేవైఎం మండల అధ్యక్షుడు కొత్తపల్లి శివ డిమాండ్

పరకాల, నేటిధాత్రి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలని బీజేవైఎం దామెర మండల అధ్యక్షుడు కొత్తపల్లి శివ డిమాండ్ చేశారు.బీజేవైఎం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పున్నం వేణు పిలుపు మేరకు శుక్రవారం దామెర మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు,విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు,ఏటా రెండు లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి వంటి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల ప్రమోద్,బీజేపీ దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్,ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరామ్ రెడ్డి,అసెంబ్లీ కో-కన్వీనర్ మాధరపు రతన్,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బత్తుల సుమంత్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ముత్యాల రాజశేఖర్,కార్యాలయ సంయుక్త కార్యదర్శి చెక్క సతీష్,కార్యవర్గ సభ్యులు సాంబారి విఘ్నేష్,పసగొండ ఉపసర్పంచ్ మంద మనోజ్ కుమార్,ఎక్కెలదేవి రమేష్,కన్నె కొమురయ్య,మందబోయిన రోహిత్, జక్కుల శ్రీకాంత్,పోతరాజు శ్రీకాంత్,మాడిశెట్టి శ్రీశైలం,రాగుల కుమార్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం సహించేది లేదు: కలెక్టర్ అంకిత్

భూ రీ సర్వే పనులు వేగవంతం చేయాలి.. రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలి.....

గుండాల ఏకలవ్య పాఠశాలలో లోపాలపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి...

ప్రిన్సిపాల్‌కు మెమో, వంట మనిషిని తొలగించాలని ఆదేశం...

మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలి....

గుండాల, నేటిధాత్రి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం విస్తృతంగా పర్యటించి భూ రీ సర్వే పనులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.గుండాల రెవెన్యూ పరిధిలో జరుగుతున్న భూ రీ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ సర్వే పురోగతిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 10,390 ఎకరాల విస్తీర్ణంలో 6,694 ఎకరాలు అటవీ భూములుగా ఉన్నాయని, అటవీ శాఖ గెజిట్ ప్రకారం నిర్దేశించిన హద్దులు, ఎన్‌క్లోజర్ లేయర్ల ఆధారంగా మిగిలిన భూముల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 950 ఎకరాల్లో సర్వే పూర్తికాగా, అందులో 561 ఎకరాల ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించినట్లు సిబ్బంది వివరించారు.రైతుల సమక్షంలోనే భూముల హద్దులను నిర్ధారించాలని, వారి పేర్లు, సంతకాలు, ఆధార్, మొబైల్ వివరాలను ఫీల్డ్ రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. పహాణీ, పట్టాదారు పాస్ పుస్తకాల వివరాలతో పాటు ప్రస్తుతం సాగు చేస్తున్న రైతుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. అటవీ, అసైన్డ్, రెవెన్యూ భూములకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, రైతుల అభ్యంతరాలను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని, భూ రీ సర్వే ప్రక్రియను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డీజీపీఎస్ పరికరాల పనితీరును కూడా పరిశీలించారు.అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ అందిస్తున్న వైద్య సేవలు, రక్త పరీక్షలు, మందుల నిల్వలు, వైద్య పరికరాల లభ్యతపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మందుల గదిని పరిశీలించగా అత్యవసర వైద్య అవసరాలకు ఉపయోగించే సిరంజీలు అందుబాటులో లేకపోవడాన్ని గుర్తించి కారణాలను ప్రశ్నించారు. ఇంటర్నెట్ సమస్యల కారణంగా మందులు, వైద్య సామగ్రి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇప్పటికే ఇండెంట్ పెట్టామని వైద్యాధికారులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సిరంజీలు, అవసరమైన మందులు, వైద్య పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.అనంతరం సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఇన్‌పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం, మందులు, భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మారుమూల ప్రాంత ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.అనంతరం గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, భోజన సదుపాయాలను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులు లేకపోవడాన్ని గమనించి, తరగతుల సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఏమిటని ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, సాంస్కృతిక కార్యక్రమాలను సెలవు రోజుల్లో నిర్వహించుకోవాలని సూచించారు. విద్యార్థుల హాజరు క్రమం తప్పకుండా తక్కువగా ఉండటంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వంటశాల, స్టోర్ రూమ్‌ను పరిశీలించగా బంగాళాదుంపలు కుళ్లిపోయి ఉండటం, పంచదారలో చీమలు పట్టి ఉండటాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వంట మనిషిని విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్ సాంబార్, రసం పలుచగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోజు ప్రభుత్వ మెనూ ప్రకారం బిర్యానీ వడ్డించాల్సి ఉండగా, అందుకు అనుగుణంగా భోజనం సిద్ధం చేయకపోవడాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని స్పష్టం చేశారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన, పారిశుద్ధ్యం, భోజన నాణ్యత, ఆహార పదార్థాల నిల్వలో గుర్తించిన లోపాలపై ప్రిన్సిపాల్‌కు మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సర్పంచ్ రాధా, తహసీల్దార్ సంగీత, ఎంపీడీవో బాలరాజు, ఎంఈఓ పార్వతి, ఎంపీవో త్రిలోక్, సర్వేయర్ శివకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



CID అదుపులో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్.



డెస్క్, నేటిధాత్రి: అక్టోబర్ 25న నాటకీయ పరిణామాల మధ్య జరిగిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన 6 రోజులకే CID అధికారులు సతీష్ కుమార్ ఈరోజు ఉదయం 7:45 నిమిషాలకు వారి స్వగృహం పసర గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు. అక్టోబర్ 25న ఉదయం 7:30 గంటలకు ప్రాంతంలో రైతు ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న బాదం ప్రవీణ్ కుమార్ తోపాటు మరో ఐదుగురు రైస్ మిల్లర్స్ ను సిఐడి అదుపులోకి తీసుకుంది.హన్మకొండ జిల్లాలోని శాయంపేట మండలం గట్లకానిపర్తిలోని శ్రీలక్ష్మీనర్సింహా, వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లుల విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇదివరకే ఆకస్మికంగా దాడులు చేశారు. 2025-26 ఖరీఫ్, రబీ సీజన్స్‌లో కేటాయించిన సీఎంఆర్ ధాన్యం నిల్వలపై ఫిజికల్‌గా తనిఖీలు చేపట్టారు. కేటాయించిన ధాన్యం, ఇప్పటి వరకు మిల్లరు ప్రభుత్వానికి పెట్టిన బియ్యం పోను ఉండాల్సిన ధాన్యం, ఇతర అంశాలను పరిశీలించినట్లు తెలిసింది. ఈ రెండు మిల్లుల్లో సుమారు రూ. 9కోట్ల సీఎంఆర్ ధాన్యం మాయమైనట్లుగా గుర్తించారు.వీటిలో వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో 2025-26 ఖరీఫ్, రబీ కలిపి మొత్తం రూ.4,61,29,753 విలువ చేసే 2079 మెట్రిక్ టన్నుల ధాన్యం, అలాగే లక్ష్మీనర్సింహా ఇండస్ట్రీ రైస్ మిల్లులో 2025-26 రబీకి సంబంధించి సుమారు రూ. 4,42,54,886 విలువ చేసే 1531.84 మెట్రిక్ టన్నుల ధాన్యం వ్యత్యాసం ఉన్నట్లు సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు. వీరిపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలోని పలు రైస్ మిల్లులపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఇటీవల విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. ధాన్యం కొనుగోళ్లు, నిల్వల రికార్డులు, సీఎంఆర్ బియ్యం లెకలు, గోదాముల్లో నిల్వ ఉంచిన ధాన్యం వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి.రికార్డులకు భిన్నంగా నిల్వలు ఉన్నాయా, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించారా.. అనే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తున్నది. అలాగే జిల్లాలో 2010-11 నుంచి 2023-24 మధ్య కాలంలో ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి 10 రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు. ఈ మిల్లుల నుంచి సుమారు రూ.85,09,76,205 (25 శాతం జరిమానా కలుపుకొని) విలువ చేసే 75,302 మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయి ఉన్నారని, అనేక సార్లు గడువు ఇచ్చినా మిల్లర్లు సీఎంఆర్ పెట్టలేదని, దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అధికారులు చెప్పారు.

నాగారం చేనేత సంఘానికి కొత్త ఉత్పత్తుల జోడింపు

కార్పెట్ ఉత్పత్తులను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, నేటిధాత్రి: మండలంలోని నాగారం గ్రామంలోని చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం లిమిటెడ్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన కార్పెట్ ఉత్పత్తులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.

అనంతరం మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత రంగం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని, చేనేత కార్మికుల శ్రమ,నైపుణ్యంతో తయారయ్యే ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సహకార సంఘాలకు నూతన ఎన్నికలు నిర్వహించిందని పేర్కొన్నారు.సహకార వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.చేనేత కార్మికులు సంప్రదాయ నైపుణ్యంతో పాటు ఆధునిక ఉత్పత్తుల తయారీలోనూ ముందుకు సాగాలని,నూతన మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే సూచించారు.

30 ఏళ్ల నిరీక్షణకు తెర.. సీసీసీ కార్నర్‌లో సులభ్ కాంప్లెక్స్

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు చొరవతో నిర్మాణ పనులకు భూమిపూజ

నస్పూర్, నేటిధాత్రి: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ సీసీసీ కార్నర్ చౌరస్తా వద్ద సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శుక్రవారం మేయర్ ధర్ని మధుకర్ భూమిపూజ నిర్వహించారు.

ప్రయాణికులు, స్థానిక ప్రజలు,వ్యాపారుల సౌకర్యార్థం చేపడుతున్న ఈ నిర్మాణంతో సుదీర్ఘకాలంగా నెలకొన్న ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సీసీసీ కార్నర్ చౌరస్తా మీదుగా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణిస్తుంటారని,ఇక్కడ మరుగుదొడ్ల సదుపాయం లేక ప్రయాణికులు,వ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమస్యను గుర్తించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ద్వారా సింగరేణి సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటు స్థానిక అధికారులతో మాట్లాడి, అక్కడ ఉన్న అధిక పీడన విద్యుత్ టవర్‌ను తొలగించి సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మార్గం సుగమం చేశారని వివరించారు.దాదాపు 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్థానిక ప్రజలు,వ్యాపారులు, ప్రయాణికుల కల నెరవేరేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు,జిల్లా కలెక్టర్, సింగరేణి సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్,శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్,విద్యుత్ శాఖ అధికారులకు మేయర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్,మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్,స్థానిక కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సహాయ ఇంజనీర్ మధు,కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్‌చార్జీలు,నాయకులు, సింగరేణి పదవీ విరమణ ఉద్యోగుల సంఘం నాయకులు, ఎన్ఎస్‌యూఐ,యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు,స్థానిక వర్తక వాణిజ్య సంఘాల నాయకులు, వ్యాపారులు,కార్యకర్తలు, ప్రయాణికులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



09వ డివిజన్‌లో లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

మంచిర్యాల, నేటిధాత్రి: ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ అన్నారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 09వ డివిజన్‌లో లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను మేయర్ ధర్ని మధుకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరాలంటే రేషన్ కార్డు కీలకమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ రేషన్ కార్డులను అందించడం వల్ల రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరగడంతో పాటు, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు నాయకత్వం, మార్గదర్శకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని మేయర్ వివరించారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను వేగంగా,పారదర్శకంగా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సూరిమిల్ల సౌమ్య, డివిజన్ అధ్యక్షుడు మోహన్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధర్ని మల్లేష్, మాజీ సర్పంచ్ తెలేటి కిష్టయ్య, రేషన్ డీలర్ల సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొత్తపల్లి రాములు ఏకగ్రీవ ఎన్నిక

కేసముద్రం, నేటిధాత్రి: కేసముద్రం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొత్తపల్లి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రెస్ క్లబ్ సభ్యులంతా కలిసి సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గం వివరాలు:- అధ్యక్షుడు: కొత్తపల్లి రాములు- ఉపాధ్యక్షులు: సోమారపు శ్రీరాములు, మందా విక్రమ్- ప్రధాన కార్యదర్శి: కందుకూరి రాజుచారి- కోశాధికారి: మిట్టగడుపుల మహేందర్- సహాయ కార్యదర్శి: చెల్లమల్ల బాలకృష్ణ- అధికార ప్రతినిధి: వేల్పుల రేవంత్- జాయింట్ సెక్రటరీ: మరేపాక జగన్- ముఖ్య సలహాదారు: శీలం దామోదర్- ప్రచార కార్యదర్శి: బోడ ప్రశాంత్- కార్యవర్గ సభ్యులు: గంధం సతీష్, చంద్రగిరి వంశీ, కాసు సతీష్, తాడూరి ఉమేష్, కాస్మి నాథ్, సోమారపు దినేష్ అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్తపల్లి రాములును ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేసి సంతోషం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు.

చిట్యాల, నేటిధాత్రి: భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ఒడితల గ్రామంలో 2 కోట్లతో నిర్మించిన 33 / 11 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తో కలిసి శుక్రవారం రోజున ప్రారంభించారు, సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రైతులకు విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు కలగకుండా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తనకు ఎన్నో ప్రతిపాదనలు చేశారని, నియోజకవర్గంలో గతంలో 49 సబ్ స్టేషన్ లో ఉండగా ప్రస్తుతం మరో 12 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, 127 ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు, ఎలిని నో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని విద్యుత్తు డిమాండ్ తో పాటు భూగర్భ జలం తగ్గిందని, అందుకే ప్రజలకు ఇబ్బందులు కలకుండా ఇతర ప్రాంతాల నుంచి విద్యుత్తును తీసుకొస్తున్నామనిఅన్నారు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడంతో పాటు ఉపాధి అవకాశాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు, రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ పంటలను సాగు చేసుకోవాలని, రవి పంటలపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలని, సాగునీరు తాగునీరు, విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చూస్తామని దీనికి మీ సహకారం అవసరమని అన్నారు, అలాగే ఈ ప్రాంతానికి గోదావరి జలాలను అందిస్తామని హామీ ఇచ్చారు, ఈ ప్రాంత రైతులకు డిబిఎం కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బండి భగవాన్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్తన్, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, తాసిల్దార్ వసంతరావు,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బెట అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గూట్ల తిరుపతి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మధు వంశీకృష్ణ, అధికార ప్రతినిధి కిష్టయ్య,టౌన్ ప్రెసిడెంట్ గంగాధర రవీందర్, సర్పంచులు, కాంగ్రెస్ మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫోటో సిఐకి అందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ జిల్లా భూపాలపల్లి చిట్యాల మండల కేంద్రంలో చిట్యాల సిఐ వై సతీష్ కు చిట్యాల ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటో బౌకరణ చేసినారు అనంతరం ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ జయశంకర్ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, గొప్ప సంఘ సంస్కర్తగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఆయన జీవిత చరిత్రకు సంబంధించిన విషయాలను తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ప్రభుత్వ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటో తప్పకుండా ఉండాలని ప్రభుత్వ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎన్ఎస్పి జిల్లా సీనియర్ నాయకులు రామ్ రామ్ రామచంద్ర మాదిగ. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాదిగ. ఆర కొండ రాజయ్య మాదిగ లుతదితరులు పాల్గొన్నారు

లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు

భూపాలపల్లి, నేటిధాత్రి: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, శుక్రవారం రేగొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య మంత్రికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని బహూకరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు.అంతకుముందు ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి పరిశీలించారు. కాంప్లెక్స్ నిర్మాణం, నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ సంపత్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే ఐజేయూ లక్ష్యం

▸▸ జర్నలిస్టుల సమస్యల పట్ల కృషి చేయాలి...

▸▸ జిల్లా అధ్యక్షులు కేశవమూర్తి....

శాయంపేట, నేటిధాత్రి: జర్నలిస్టుల కోసం నిరం తరం పనిచేసే సంఘం ఏదైనా ఉందంటే కేవలం టి యు డబ్ల్యూ జే ఐ జే యు ఒక్కటే అని జిల్లా అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ వి కే కే ఫంక్షన్ హాల్ లో జిల్లా ఈసీ మెంబర్ రంగు శ్రీధర్ అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు కేశవ మూర్తి, ప్రధాన కార్యదర్శి ఊటుకూరి సీతారా మారావు (సాయిరాం), రాష్ట్ర జర్నలిస్టుల హౌసింగ్ వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లే రామారావు, సహాయ కార్యదర్శి గన్ను సంతోష్ కుమార్,ఓదేలు హాజర య్యారు. ఈ సందర్భంగా కేశవమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం పత్రిక రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావించారు. వృత్తిపర మైన సమస్యల పరిష్కా రానికి జర్నలిస్టుల హక్కుల రక్షణకు నిరంతరం రాజీలేని పోరాటాలు సంఘం చేస్తుం దన్నారు. ప్రతి ఒక్కరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల డివిజన్ సెక్రటరీ చొల్లేటి సునేందర్, ఉపాధ్య క్షులు చొక్కా రావు, సహా య కార్యదర్శి కొమ్ముల సంతోష్, ఐలి విజయ్, పాషా, కార్తీక్, సీనియర్ జర్నలిస్టులు రమేష్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

▸▸ ఐజేయు మండల కమిటీ ఎన్నిక.... టియుడబ్ల్యూజె (ఐజేయు) మండల అధ్యక్షుడిగా మంత్రి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా దేవ్ సింగ్, నాగభూషణం, ప్రధాన కార్య దర్శిగా తుడుం క్రాంతి కుమార్, సంయుక్త కార్య దర్శిగా తుడుం రవీందర్, రాజాచారి, కోశాధికారి బుచ్చిబాబు కార్యవర్గ సభ్యులుగా గీరబోయిన రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఢిల్లీ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

▸▸ భూపాలపల్లిలో బస్సులకు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్...

భూపాలపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భూపాలపల్లిలో ఢిల్లీలో నిర్వహించనున్న "ఓటు బచావో -- దేశ్ బచావో" భారీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల బస్సులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా ఢిల్లీలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పట్టణ కాంగ్రెస్ నాయకులు,దేవన్ ప్రేమ్, రాజేష్, సురేష్, కిషోర్, సురేష్, సుభాష్, అశోక్, నవీన్, ప్రసాద్, రత్నాకర్, కౌన్సిలర్లు,రాజు, సాయి,అఖిల్ మండల ఇస్తారీ, జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవంబర్ 23న జరగబోయే ప్రతిజ్ఞ దివస్ విజయవంతం చేయాలి.

▸▸ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు...

▸▸ వాల్ పోస్టర్ ఆవిష్కరణ... ▸▸ ఎల్తూరి సాయికుమార్...

హన్మకొండ, నేటిధాత్రి: స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు , ప్రోగ్రాం కన్వీనర్ ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ 23 నవంబర్ 2026 వ తేదీన కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం ముందు జరగబోయే స్వేరో స్టూడెంట్స్ యూనియన్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివస్ ను విజయవంతం చేయాలని ఈరోజు కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి ఇ ప్రాంగణం వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరోస్ నాయకులు, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు, పిపిఎల్ నాయకులు , ప్రోగ్రాం కో కన్వీనర్లు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కురిసిన తుఫాను వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ ఈరోజు తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో అందుబాటులో లేనందున సీనియర్ అసిస్టెంట్ దేవేందర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మిర్చి వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చిన పంట కళ్ళ ముందే దెబ్బతినడంతో అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు.

కావున ప్రభుత్వం వెంటనే స్పందించి,

1. నష్టపోయిన పంటలకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,
2. రైతులకు తగిన పరిహారం అందించి,
3. పంట నష్టపరిహారం, ఇన్సూరెన్స్ త్వరితగతిన మంజూరు చేయాలని వినతి పత్రం అందించడం జరిగింది...

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు వార్డు మెంబర్ తిక్క సంపత్ మండల మైనార్టీ నాయకులు ఎండి సైదులు పాషా బహుజన ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

పేపర్ ప్లేట్ల మిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో వలి హైదర్ పేపర్ ప్లేట్ల మిషన్ ను ఎమ్మెల్యే సత్యనారా యణరావు ప్రారంభిం చారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ సాధారణంగా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు స్వ యం ఉపాధి సాధించడానికి ఆర్థికంగా స్థిరపడటంలో వ్యాపార రంగంలో అభివృ ద్ధి చెంది స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్య క్షులు వైద్యుల వెంకట రాజిరెడ్డి,వార్డు సభ్యులు గడ్డమీది హారతి కర్ణాకర్, ఐరబోయిన స్వప్న రాజు గజ్జి రాజు , రమేష్ సీని యర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబాసి కృష్ణమూర్తి పోరెడ్డి రాజిరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ (బుజ్జన్న)కొడవటంచ దేవాలయ చైర్మన్ ఎన్ఎస్ఆర్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కళా ప్రతిభకు వేదికగా నిలిచిన 'సాధన'

▸▸ నైపుణ్యాలు, సృజనాత్మకత వ్యక్తీకరణ, అభ్యసన ప్రగతిని చాటిచెప్పిన లలిత, ప్రదర్శన కళల విద్యార్థులు

పాటన్‌చేరు, నేటిధాత్రి: విద్యార్థుల కళా నైపుణ్యాలు, సృజనాత్మక వ్యక్తీకరణ, అభ్యసన ప్రగతిని ప్రదర్శించడానికి, వర్ధమాన కళా ప్రతిభకు ఒక వేదుకగా 'సాధన 2026' నిలిచింది. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ కు చెందిన లలిత, ప్రదర్శన కళల విభాగం శుక్రవారం తమ డాన్స్ స్టూడియోలో సాధన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఐచ్ఛిక కోర్సులుగా వివిధ విభాగాలను అభ్యసిస్తున్న విద్యార్థులు, కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, నాటకం, దృశ్య కళలలో తమ ప్రగతిని తెలియజేశారు. అధ్యాపకుల మార్గదర్శనం, పర్యవేక్షణలో, విద్యార్థులు బృందాలుగా ఏర్పడి, తమ

శిక్షణ ద్వారా పెంపొందించుకున్న నైపుణ్యాలు, జ్ఞానం, కళాత్మక భావాలను ప్రదర్శించారు. ఈ సంగీత ప్రదర్శనలకు మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్ పై వాను శాస్త్రి సహకారం అందించారు. వాయిద్య సహకారంతో విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రదర్శనలు ఇచ్చే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమంలోని ఒక ముఖ్యమైన అంశం. ఈ అనుభవం విద్యార్థులకు వేదిక ప్రదర్శనల గురించి విలువైన అవగాహనను అందించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం, సంగీత సమన్వయం, నృత్య ప్రదర్శనలకు తోడుగా పాడటానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి సహాయపడింది. సాధన 2026, విద్యార్థులు తమ కళాత్మక సామర్థ్యాలను ప్రత్యక్ష ప్రేక్షకుల ముందు ప్రదర్శించే మొదటి అనుభవాన్ని పొందడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది. ఇది వారి కళా ప్రస్థానంలో ఒక కీలక మైలురాయిగా గుర్తింపు పొందడమే గాక, ఈ కార్యక్రమం వారి మధ్యంతరమూల్యాంకనంలో భాగంగా కూడా ఉంది. ఇది వారి అభ్యసన ఫలితాలు, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు, ప్రదర్శన సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఒక అవకాశాన్ని అందించింది. ఇందులో పాల్గొన్న వారి అంకితభావం, ఉత్సాహం, కళాత్మక ఎదుగుదలను ప్రతిబింబిస్తూ, ఈ ప్రదర్శనలు అధ్యాపక బృందం, తోటి కళా విద్యార్థుల నుంచి ప్రోత్సాహకరమైన ప్రశంసలనుఅందుకున్నాయి. మొత్తంగా, సాధన 2026 వివిధ రంగాల అభ్యసనం, సృజనాత్మక అన్వేషణ, వర్ధమాన కళా ప్రతిభకు ఒక వేదుకగా నిలిచింది. అనుభవపూర్వక అభ్యసనం, కళాత్మక సాధన ద్వారా అర్థవంతమైన ప్రదర్శన అవకాశాలను అందించడానికి, తదుపరి తరం కళాకారులను ప్రోత్సహించడానికి గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం పునరుద్ఘాటించింది.

కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే SIRపై తప్పుడు ప్రచారం

▸▸ ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల్లో అపోహలు సృష్టించడం సిగ్గుచేటు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ...

ములుగుటౌన్, నేటిధాత్రి: ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రతిసారీ ప్రజల తీర్పును అంగీకరించకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థలను అప్రతిష్టపాలు చేసే ప్రయత్నాలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ విమర్శించారు. శుక్రవారం ములుగు పట్టణంలోని రాయల్ ప్లాజాలో బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో నిర్వహించిన "లోక్ తంత్ర్ బచావో -- అరాజకతా హటావో -- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ" కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర ఎమ్మెల్సీ కో-కన్వీనర్ ఎడ్ల అశోక్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ఓట్ల చోరీగా చిత్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దడం, మరణించినవారు, డూప్లికేట్ ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారి వివరాలను పరిశీలించడం ఎన్నికల సంఘం నిర్వహించే చట్టబద్ధమైన ప్రక్రియ అని తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాల కాలంలో ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న మార్పులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే SIR ప్రధాన ఉద్దేశమని వివరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా ఇలాంటి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలను నిర్వహించాయని, ప్రస్తుతం రాజకీయ ప్రయోజనాల కోసం అదే ప్రక్రియను వ్యతిరేకించడం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. దేశంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించబడినప్పటికీ బీజేపీ గణనీయమైన విజయాలు సాధించిందని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు విశ్వాసం ఉందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయత కోల్పోతుండటంతో నిరాశకు గురై బీజేపీపై, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థలపై నిరాధార ఆరోపణలు చేస్తోందని అన్నారు. విదేశీ నిధులు, రాజకీయ ప్రేరేపిత నిరసనల ద్వారా దేశంలో అశాంతి, విధ్వంసకర వాతావరణం సృష్టించాలని ప్రయత్నించినా భారత ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు సహించరని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, రాజ్యాంగ సంస్థలపై ప్రజలకు విశ్వాసం ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎమ్మెల్సీ కో-కన్వీనర్ ఎడ్ల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ 2026 (SIR) ప్రక్రియను భారత ఎన్నికల సంఘం పూర్తిగా రాజ్యాంగబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించిందని తెలిపారు. బూత్ స్థాయిలో దీూాల ద్వారా ప్రతి ఓటరును సంప్రదించి, ఇంటింటికీ వెళ్లి మూడుసార్లు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి, వాటిని స్వీకరించే ప్రక్రియ చేపట్టారని వివరించారు. ఓటర్ల వివరాల్లో అభ్యంతరాలు ఉన్న సందర్భాల్లో సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యాన్ని కల్పిస్తూ BLA-2లను నియమించుకునే అవకాశం ఇచ్చారని, బూత్ స్థాయిలో అధికారుల పర్యవేక్షణలో పకడ్బందీగా సవరణ ప్రక్రియ నిర్వహించారని పేర్కొన్నారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ, అనర్హుల జాబితాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచారని, తద్వారా అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోయాననే పరిస్థితి రాకుండా పారదర్శకమైన చర్యలు తీసుకున్నారని వివరించారు. ఇంతటి సమగ్రంగా, అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీగా అభివర్ణించడం బాధాకరమని అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియకుండా అయోమయానికి గురిచేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూడటం కాంగ్రెస్ పార్టీకి తగదని హితవు పలికారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, ప్రజాస్వామ్య వ్యవస్థలపై విశ్వాసం ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా కన్వీనర్ జాడి వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవీంద్రాచారి, నగరపు రమేష్, BJYM జిల్లా అధ్యక్షుడు మాదిరి శ్రీకాంత్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సిద్ధం బోయిన సురేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దండిగ వెంకన్న, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్ పాషా, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వావిలాల జనార్ధన్, ప్రేమ్ సింగ్, ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, ములుగు పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్, వెంకటేష్, చుంచు రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు

వనపర్తిలో ఆక్రమణల తొలగింపు



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా, బస్సు డిపో గోడ పక్కన ఉన్న చిరు వ్యాపారుల డబ్బాలను మున్సిపల్ సిబ్బంది జేసీబీతో తొలగించారు. రహదారుల విస్తరణలో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. ఉపాధి కోల్పోతున్న చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మెగా రెడ్డిని వ్యాపారులు కోరారు.

గుడిబండలో పారిశుధ్య పనుల పరిశీలన: డీఎల్ పిఓ పార్థసారథి

కోదాడ, నేటిధాత్రి: గుడిబండ గ్రామపంచాయతీని కోదాడ డివిజనల్ పంచాయతీ అధికారి డి (ఎల్ పి ఓ) పార్థసారథి ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులతో నేరుగా మాట్లాడి వారి వ్యక్తిగత అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డి ఎల్ పి ఓ మాట్లాడుతూ.. గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా డ్రైనేజీలు, మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ కు పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, కార్యదర్శి అవినాష్ రెడ్డి, ఉప సర్పంచ్ జయసింహారెడ్డి, వార్డు మెంబర్ ఖాజా, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ బాలుడు, ప్రతి బాలిక సురక్షితంగా ఉండాలంటే సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శపై అవగాహన తప్పనిసరి

▶▶ ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి & సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి చండీశ్వరి గారు..

▶▶ చట్టాలపై సరైన అవగాహనే బాలల భద్రతకు రక్షణ కవచం జిల్లా సంక్షేమ అధికారి, శ్రీమతి EP ప్రేమలత...

ములుగుటౌన్, నేటిదాత్రి: ములుగు జిల్లాలో పాన్ ఇండియా స్థాయిలో నిర్వహిస్తున్న "సురక్షిత్ బచ్ పన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ములుగు ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఉ ప్రైవేట్ పాఠశాలల్లో బాల, బాలికలకు సురక్షిత స్పర్శ (Safe Touch), అసురక్షిత స్పర్శ (Unsafe Touch) మరియుగ్రాజూా చట్టం - 2012 లపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను మొదటి దశలో భాగంగా ఏటూరునాగారం మండలంలోని మొత్తం 12 వివిధ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, గురుకులం మరియు KGBV పాఠశాలల్లో నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి చండీశ్వరి గారు చిన్నబోయినపల్లి లోని బాలుర ఆశ్రమ పాఠశాల KGBV ఎటూరునాగారం, ZPHS రామన్నగూడెం, ఆశ్రమ బాలికల పాఠశాల AK ఘనపూర్ లో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శపై చిన్నారులు అవగాహన కలిగి ఉండాలి, తద్వారా ప్రతి బాలుడు, ప్రతి బాలిక సురక్షితంగా ఎదగాలనీ అన్నారు. సరైన అవగాహనతోనే మన చుట్టూ ఉన్న ప్రమాదకర పరిస్థితులను సులభంగా దాటి ముందుకు వెళ్లగలమని అన్నారు. పిల్లల భద్రత, వ్యక్తిగత హక్కులు, శరీరంపై స్వీయ నియంత్రణ, లైంగిక వేధింపుల నుంచి రక్షణ వంటి అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. బాలల రక్షణ కోసం రూపొందించిన చట్టాలు, ముఖ్యంగా లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం (POCSO Act, 2012) గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. బాలలపై లైంగిక వేధింపులను అరికట్టడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం మరో ముఖ్య అతిథి జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి EP ప్రేమలత గారు మాట్లాడుతూ అమ్మాయిలతో పాటు అబ్బాయిలకు కూడా వ్యక్తిగత భద్రత, శరీర హద్దులు, ఇతరుల పట్ల గౌరవం, సమ్మతి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలు తమకు ఎదురైన సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించగలిగే సురక్షితమైన వాతావరణాన్ని కుటుంబాల్లో, విద్యాసంస్థల్లో కల్పించాలని అన్నారు. అలాగే, బాలల రక్షణకు సంబంధించిన ఏదైనా సమస్య ఎదురైనప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను, అత్యవసర పరిస్థితుల్లో 112ను సంప్రదించి సహాయం పొందవచ్చని వివరించారు. బాలల హక్కులను పరిరక్షించడం, వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం బాలలకు స్నేహపూర్వక జిల్లాగా మన ములుగు జిల్లా రూపుదిద్దుకుంటుందని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి J. ఓంకార్ ఆధ్వర్యంలో మన రాష్ట్రంలోనే వినూత్నంగా మాట్లాడే బొమ్మతో పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా తమ శరీరం ఏ చోట తాకితే సురక్షిత స్పర్శ, ఏ చోట తాకితే అసురక్షిత స్పర్శ అనే విషయాన్ని ప్రదర్శించగా, బొమ్మను అసురక్షితంగా తాకినప్పుడు ఇది చెడు స్పర్శ, ఇక్కడ ఎవ్వరినీ తాకనివ్వరాదని, ఎవరైనా అసభ్యకరంగా తాకితే వెంటనే అక్కడి నుండి పరుగెత్తాలని, అమ్మానాన్నల అదేవిధంగా POCSO-2012 మరియు బాల్య వివాహ నిషేధ చట్టం - 2006 లోని ముఖ్యమైన అంశాలను మాట్లాడే బొమ్మ ద్వారా

సమగ్రంగా పిల్లలను ఆకట్టుకునేలా వివరించడం జరిగింది. చివరగా ములుగు జిల్లాను పిల్లలకు స్నేహపూర్వకంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సురక్షిత & సురక్షిత స్పర్శ పై సరైన అవగాహన మరియు స్వీయ రక్షణ యొక్క ప్రాధాన్యత పిల్లలను ఆలోచింపజేసింది. చివరగా "సురక్షిత్ బచ్ పన్ అభియాన్" లో భాగంగా తమ శరీరంపై తమకే హక్కు ఉందని, సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శలపై అవగాహన కలిగి ఉంటామని తమతో ఎవరైనా ఇబ్బందికరంగా వ్యవహరిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 112 టోల్ ఫ్రీ కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అలాగే KGBV ఏటూరునాగారం పాఠశాలలో పిల్లలకు జడ్జి గారు, DWO గారు మరియు ఇతర అతిథుల చేతుల మీదుగా ట్రంకు పెట్టలు, స్కూల్ బ్యాగులు, ఇతర మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి చీఫ్ లీగల్ ఎయిడ్ శ్రీ మేకల మహేందర్ గారు, ఎటూరునగరం 2వ SI S. కాంతారావు గారు, AHTU SI మౌనిక గారు, భరోసా SI M. రాజ్యలక్ష్మి గారు, మహిళాభివృద్ధి & శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగము, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సాధికారత కేంద్రం మరియు సఖి (OSC) విభాగాలకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

▶▶ ఎమ్మార్పీఎస్ జెండా కర్ర తొలగించిన వారిపై చర్య తీసుకోవాలి

భూపాలపల్లి, నేటిధాత్రి: టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా తొలగించి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంపై టేకుమట్ల స్టేషన్ ఇంచార్జ్ రాజమౌళి ఎంపీడీవో కార్యాలయం సీనియర్ ఆపరేటర్ సంపత్ కి పిటిషన్ ఇవ్వడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవానికి సంబంధించినటువంటి జెండా తీసివేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీ పెట్టడం దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు దళితుల ఆత్మగౌరమైనటువంటి జెండా తీసివేయడం ఎంఆర్పిఎస్ నాయకుల మనోభావాలకును కించపరుస్తూ చేస్తున్న చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ దళితుల ఆత్మగౌరవానికి భంగం కలవకుండా మండల అధికారులు చొరవ తీసుకోవాలని వారు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిత్యం దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఈ దాడులను అరికట్టే విషయంలో చట్టపరమైన చర్యలు అధికారులు తీసుకొని ఎడల ఈ మండలంలో ఉన్నటువంటి దళిత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాం రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ,ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మాదుగుల వీరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

▶▶ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు...

మంచిర్యాల, నేటిధాత్రి: ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా నకాలంలో పరిష్కరించాలని, కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయంలో వివిధ రెవెన్యూ అంశాలకు సంబంధించి జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నం. 76, 59, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ,భూ భారతి క్రింద పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు,మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన వివిధ ధ్రువపత్రాల దరఖాస్తుల పరిష్కార స్థితిగతులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశించిన కాలపరిమితి లోగా పూర్తి చేయాలని సూచించారు. భూ భారతి, ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన ఫైళ్లతో పాటు మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన పెండింగ్ ధ్రువపత్రాల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టి సారించి,రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ విధులలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలి

▶▶ కలెక్టర్ కుమార్ దీపక్.. దండేపల్లి,జన్నారం మండలాల్లో విస్తృత పర్యటన

మంచిర్యాల, నేటిధాత్రి: జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం దండేపల్లి,జన్నారం మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఆయన పాఠశాలలు,జూనియర్ కళాశాలలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి ఆయా శాఖల పనితీరును పరిశీలించారు. దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను మండల తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండేతో పాటు ఎంపీడీవో ప్రసాద్‌తో కలిసి సందర్శించారు. కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి, అసంపూర్తిగా ఉన్న పనులను టెండర్ ప్రక్రియ ద్వారా త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్వయంగా గణిత పాఠాలు బోధించి,వారి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు,పడకలు, రిజిస్టర్లు,రోగులకు అందుతున్న వైద్య సేవలను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య,ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించడానికి గల కారణాలపై వైద్యులను ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ గర్భిణులు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటిస్తూ అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి, ఇతర రెవెన్యూ సమస్యలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని తెలుసుకొని పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవోకు సూచించారు. జన్నారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడ పనులను పరిశీలించారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు,వారికి కల్పిస్తున్న సౌకర్యాలు,భోజన మెనూ అమలును పరిశీలించి నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను పరిశీలించారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థినులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సకాలంలో అందించాలని,వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న భోజనశాల పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు,ఆసుపత్రి నిర్వహణను పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదైన గ్రామాల వివరాలను సేకరించి,ఆయా ప్రాంతాల్లో నీటి నమూనాలను పరీక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వారానికోసారి లేదా కనీసం నెలకు ఒకసారైనా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జన్నారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి. బక్కయ్య,ఎంపీడీవో ఉమర్ షరీఫ్‌తో కలిసి భూభారతి దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ రెవెన్యూ సమస్యలపై సమీక్షించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి,వివిధ దశల్లో ఉన్న ఇళ్ల వివరాలు,పారిశుధ్య కార్యక్రమాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరంగల్ కేంద్రంగా పోస్టల్ రీజియన్ ఏర్పాటు చేయాలి

▶▶ హైదరాబాద్ అబిడ్స్‌లో BPEF--BMS ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష

హైదరాబాద్, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్రంలో పోస్టల్ శాఖ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారం ప్రజలకు మెరుగైన తపాలా సేవలు అందించాలనే లక్ష్యంతో వరంగల్ కేంద్రంగా నూతన పోస్టల్ రీజియన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ పోస్టల్

ఉద్యోగుల సంఘం (BPEF--BMS) తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని అబిడ్స్, డాక్ సదన్ వద్ద ఒకరోజు నిరాహార దీక్ష, ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాంతానికి చెందిన పోస్టల్ ఉద్యోగులు, పెన్షనర్ల సంఘం నాయకులు పాల్గొని వరంగల్ కేంద్రంగా ప్రత్యేక పోస్టల్ రీజినల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వరంగల్ నుంచి పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు లిప్రతాపరెడ్డి, వరంగల్ డివిజనల్ సెక్రటరీ లిలికర్మిల రాజులిజీవన్, సర్కిల్ ప్రెసిడెంట్ కిషన్ సర్కిల్ కార్యదర్శి లాల్‌మియా కిషోర్ వినయ్ సుధీర్ అశోక్ గౌడ్ రవీందర్ సుధాకర్ గౌడ్, సత్యనారాయణ మనోజ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

ప్రధాన డిమాండ్లు

1. వరంగల్ కేంద్రంగా నూతన పోస్టల్ రీజియన్ ఏర్పాటు చేయాలి.
2. ఖమ్మం డివిజన్‌ను విభజించి భద్రాద్రి కొత్తగూడెం పోస్టల్ డివిజన్ ఏర్పాటు చేయాలి.
3. ఆదిలాబాద్ డివిజన్‌ను విభజించి మంచిర్యాల పోస్టల్ డివిజన్ ఏర్పాటు చేయాలి.
4. సికింద్రాబాద్ డివిజన్‌ను విభజించి వికారాబాద్ పోస్టల్ డివిజన్ ఏర్పాటు చేయాలి.
5. మెదక్ డివిజన్‌ను విభజించి సిద్దిపేట పోస్టల్ డివిజన్ ఏర్పాటు చేయాలి

వరంగల్ ప్రాంత ప్రజలకు పోస్టల్ ఉద్యోగులకు పరిపాలనా సౌలభ్యం కల్పించాలంటే వరంగల్‌లో ప్రత్యేక రీజినల్ కార్యాలయం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని నాయకులు పేర్కొన్నారు తమ న్యాయమైన డిమాండ్లను కేంద్ర పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు పరిశీలించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు వరంగల్ పోస్టల్ రీజియన్ సాధన కోసం ఉద్యోగులు, పెన్షనర్లు ఐక్యంగా తమ గళాన్ని వినిపించారు.

బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు.

▶▶ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్

కోదాడ, నేటిధాత్రి: పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి ఉమర్ మాట్లాడుతూ విద్యార్థులు పోక్సో చట్టం-2012పై అవగాహన కలిగి ఉండాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లను గుర్తించి అప్రమత్తంగా మెలగాలని సూచించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక విధులు, చట్టాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. గట్ల నరసింహారావు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనని, తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, లాయర్లు సీతారామరాజు, కన్నన్ సాబ్, పెద్దబాబు, నవీన్ కుమార్, సామ, హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తొలగించాలి

▶▶ ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను కాపాడాలి

▶▶ డా. పగడాల కాళీప్రసాద్ రావు

గీసుకొండ, నేటిధాత్రి: జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య, పర్యావరణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్రకు పరకాల నియోజకవర్గ బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. పగడాల కాళీప్రసాద్ రావుతో పాటు గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్, సంగెం మండల అధ్యక్షుడు దామరుప్పుల చంద్రమౌళి, నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కాళీప్రసాద్ మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు వల్ల ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని అరికట్టి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈటల రాజేందర్ చేపట్టిన పోరాటానికి పరకాల నియోజకవర్గ బీజేపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

నారాయణపురం రైతులకు పంట రుణాలు వెంటనే మంజూరు చేయాలి

కేసముద్రం, నేటిధాత్రి: ఎంపీ బలరాం నాయక్ నారాయణపురం గ్రామ రైతులకు కేసముద్రం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో పంట రుణాలు మంజూరు చేయడంలో జరుగుతున్న జాప్యంపై ఎంపీ బలరాం నాయక్ స్పందించారు. నారాయణపురం గ్రామ రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ, రైతులు పలుమార్లు బ్యాంకు అధికారులను కలిసి పంట రుణాల కోసం విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు రుణాలు మంజూరు కావడం లేదు. అంతేకాకుండా, రైతులు నో డ్యూ సర్టిఫికెట్లు సమర్పించినప్పటికీ నెలలు గడుస్తున్నా బ్యాంకు రుణాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎంపీ బలరాం నాయక్, నారాయణపురం రైతులకు పంట రుణాలు సకాలంలో అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ మరియు మహబూబాబాద్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కి అధికారికంగా లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే రైతులను బ్యాంకుల చుట్టూ పదేపదే తిప్పించుకోవడం సరైన పద్ధతి కాదని, రైతులకు అవసరమైన సమయంలో పంట పెట్టుబడి కోసం ఆర్థిక సహాయం అందించడం బ్యాంకుల బాధ్యత అని అన్నారు. నారాయణపురం రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే పంట రుణాలు మంజూరు చేయాలని, బ్యాంకు అధికారులు రైతుల సమస్యలను అర్థం చేసుకొని సానుకూలంగా స్పందించాలని సంబంధిత అధికారులను కోరారు. రైతు బాగుంటేనే వ్యవసాయం బాగుంటుంది.. వ్యవసాయం బాగుంటేనే దేశం బాగుంటుంది. నారాయణపురం రైతులకు న్యాయం జరిగే వరకు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

మెట్‌పల్లి టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా లింగంపల్లి సంజీవ్

మెట్‌పల్లి, నేటిధాత్రి: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడిగా మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు లింగంపల్లి సంజీవ్ నియమితులయ్యారు. పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేసిన సంజీవ్.. కవిత సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. పట్టణంతోపాటు పరిసర గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సంజీవ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన కవిత, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ రఘుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

గవర్నర్ కోటాలో డా. పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

వరంగల్, నేటిధాత్రి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం,కేయూ విద్యార్థినాయకుడు రొడ్డ రాంబాబు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భూపాలపల్లి జిల్లా నాయకుడు,కేయూ విద్యార్థి జేఏసీ నాయకుడు రొడ్డ రాంబాబు డిమాండ్ చేశారు. మండలంలోని కోనరావుపేటలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతూ దళిత,బహుజన సంక్షేమం కోసం పనిచేస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల ఇన్‌చార్జ్‌గా చురుకుగా పాల్గొన్నారని పేర్కొన్నారు. డాక్టర్ రామకృష్ణకు మద్దతుగా 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సిఫారసు లేఖలు అందించారని, హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో 60కి పైగా ప్రజాసంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మద్దతు తెలిపాయని అన్నారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలు, బలహీన వర్గాలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్"గా గుర్తింపు పొందారని తెలిపారు. వైద్య సేవలతో పాటు దళిత బహుజన వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే పేదలు, దళితబహుజన వర్గాల సమస్యలను పెద్దల సభలో బలంగా వినిపించే అవకాశం లభిస్తుందని రొడ్డ రాంబాబు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ అగ్రనాయకులు శ్రీ రాహుల్ గాంధీ, శ్రీ మల్లికార్జున్ ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, శ్రీమతి ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ లు దృష్టి సారించి పెరుమాండ్ల రామకృష్ణ చేస్తున్న ప్రజాసేవ, వైద్య సేవలు, సామాజిక సేవలు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రాజేశ్వరరావువంశీధర్ ,రఘుపతి, మొగిలి,రంజిత్,ప్రభాకర్,శ్రీనివాస్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

లండన్ ఉద్యోగం పేరుతో పెళ్లి.. ఆపై
భార్యను వదిలేసిన భర్త!

న్యాయం కోసం శివనగర్‌లో భర్త ఇంటి ముందు దివ్య ధర్నా

భర్త,అత్తమామల 'లండన్' డ్రామా..
కట్నం నొక్కేసి విదేశాలకు జంప్!

- ●191 గజాల ఫ్లాటు, 8 తులాల బంగారం, రూ.5 లక్షల నగదు.. లండన్ ప్రయాణానికి మరో రూ.40 లక్షల వరకు ఖర్చు
- ●నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనా న్యాయం జరగలేదని ఆవేదన
- ●లండన్‌లో ఉన్న భర్తపై లుక్‌అవుట్ నోటీసులు జారీ చేయాలని వరంగల్ సీపీకి విజ్ఞప్తి

వరంగల్/నర్సంపేట నేటిధాత్రి:
లండన్‌లో ఉద్యోగం.. విదేశాల్లో స్థిరపడతాననే హామీ.. ఘనంగా వివాహం.. ఆ తర్వాత కొద్ది నెలలకే భార్యను వదిలేసి విదేశాలకు వెళ్లిపోయాడని ఓ మహిళ తన భర్తపై ఆరోపణలు చేస్తోంది. తనకు న్యాయం చేయాలంటూ భర్త ఇంటి ఎదుటే టెంట్ వేసుకుని నిరసనకు దిగింది. వరంగల్ నగరంలోని శివనగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

పెళ్లి సమయంలో భారీగా ఆస్తులు, నగదు ఇచ్చినట్లు ఆరోపణ

నర్సంపేటకు చెందిన దివ్యకు 2022లో వరంగల్ శివనగర్‌కు చెందిన మచ్చ శ్రీహరి, రాజమణి దంపతుల కుమారుడు పవన్‌కుమార్‌తో వివాహం జరిగింది. వరుడు లండన్‌లో ఉద్యోగం చేస్తున్నాడనే నేపథ్యంలో ఇరు కుటుంబాల సమక్షంలో వివాహం ఘనంగా నిర్వహించినట్లు దివ్య తెలిపింది. పెళ్లి సమయంలో 191 గజాల ఫ్లాటు, ఎనిమిది తులాల బంగారం, రూ.5 లక్షల నగదు ఇచ్చినట్లు వెల్లడించింది. అంతేకాకుండా భర్త లండన్ వెళ్లే క్రమంలో సుమారు రూ.40 లక్షల వరకు ఖర్చు చేయించినట్లు ఆరోపించింది.

నాలుగు నెలలకే విదేశాలకు పయనం!

వివాహమైన నాలుగు నెలలు కూడా గడవకముందే లండన్‌లో ఉద్యోగం ఉందంటూ పవన్‌కుమార్ విదేశాలకు వెళ్లిపోయాడని దివ్య పేర్కొంది. అప్పటి నుంచి తనను పట్టించుకోవడం మానేశాడని, భర్త



కుటుంబానికి చెందిన ఆడబిడ్డతో పాటు ఆమె ఇద్దరు కుమారుల నుంచి కూడా వేధింపులు ఎదుర్కొన్నానని ఆరోపించింది. ఈ పరిణామాలతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని, 2025లో తన తండ్రిని కూడా కోల్పోయానని కన్నీటిపర్యంతమైంది.

టెంట్ వేసి న్యాయపోరాటం

తనకు న్యాయం జరిగే వరకు భర్త ఇంటి ముందు నుంచి కదిలేది లేదంటూ దివ్య శివనగర్‌లోని అత్తగారి ఇంటి ఎదుట టెంట్ వేసుకుని బైఠాయించింది. తనకు అండగా నిలిచేవారు ఎవరూ లేరని, ఒంటరిగానే న్యాయపోరాటం చేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేసింది.

లుక్‌అవుట్ నోటీసులు జారీ చేయాలని విజ్ఞప్తి

ఈ వ్యవహారంపై నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైనప్పటికీ తనకు న్యాయం జరగలేదని దివ్య ఆరోపిస్తోంది. లండన్‌లో ఉంటున్న భర్తను చట్టపరిధిలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేయాలని కోరుతోంది. తనపై వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తున్న వారిపైనా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.

సీపీ జోక్యంతోనైనా న్యాయం జరిగేనా?

వరంగల్ నగర పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని తనకు న్యాయం జరిగేలా చూడాలని దివ్య వేడుకుంటోంది. వివాహం, ఆర్థిక లావాదేవీలు, వేధింపులకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతోంది. భర్త విదేశాల్లో ఉన్న నేపథ్యంలో పోలీసులు ఎలాంటి చర్యలు చేపడతారు? దివ్యకు న్యాయం ఎప్పుడు దక్కుతుంది? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి
పంటలు సాగు చేయాలి!

- ●నీటి వనరులను సంరక్షిస్తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి
- ●ఖేత్ బచావో అభియాన్‌లో అదనపు కలెక్టర్ రవి సూచన

హసన్‌పర్తి, నేటిధాత్రి.
రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ రవి సూచించారు. భూసారాన్ని కాపాడుకుంటూ, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని కోరారు. హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచి సందరాజు లావణ్య అధ్యక్షతన 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని, నేల స్వభావానికి అనుగుణంగా సమతుల్య ఎరువులు వినియోగించాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడంతోపాటు పంటల మార్పిడి, చీడపీడలు, తెగుళ్ల నివారణపై అవగాహన పెంచుకోవాలన్నారు. యాసంగి సాగుపై ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదల, విద్యుత్తు సరఫరాలో అంతరాయాలను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు.

పెట్టుబడి తగ్గించి.. దిగుబడి పెంచాలి

జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చంద్ర మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తూ భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూమిని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. పంట కొయ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తక్కువ నీటితో పండే పంటలకే ప్రాధాన్యం

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ నీటి లభ్యతను బట్టి ఆయిల్‌పామ్, కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నందున నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.
వరి సాగుకు ప్రత్యామ్నాయంగా వేరుశెనగ, పొద్దుతిరుగుడు, పెసర, మినుము, అలసంద, జొన్నతోపాటు వివిధ రకాల కూరగాయల పంటలను సాగు చేయాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు.
కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆది రెడ్డి, టీకేవీకే శాస్త్రవేత్త నర్సయ్య, డీఎం టీజీ ఆయిల్‌ఫెడ్ శంకర్, మండల వ్యవసాయ అధికారి అనురాధ, ఏఈ తరుణ్, వీఏఎస్‌లు దీపిక, రమేష్, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్లపెల్లి తిరుపతి, సర్పంచి సందరాజు లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు శైలజ, సాయి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నూతన జంటకు శుభాకాంక్షలు.. ఆత్మీయ ఆశీస్సులు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ సీనియర్ ఐపీఎస్ అధికారి నాగిరెడ్డి కుమార్తె హార్షయతి, గూడం మధుసూదన్‌రెడ్డి కుమారుడు సందీప్‌రెడ్డి నిశ్చితార్థ వేడుక హైదరాబాద్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడం మహిపాల్‌రెడ్డితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరయ్యారు. కాబోయే వధూవరులను ఆశీర్వదించి, నూతన జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర నాయకుడు
మేకల రవి హఠాన్మరణం

- ●పేదలు, కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం
- ●ఆయన మృతితో కమ్యూనిస్టు శ్రేణుల్లో విషాదం

వరంగల్, నేటిధాత్రి:
సీపీఐ రాష్ట్ర నాయకుడు, వరంగల్‌కు చెందిన మేకల రవి హఠాన్మరణం చెందారు. ఆయన మృతి కమ్యూనిస్టు శ్రేణులతో పాటు రాజకీయ, ప్రజా సంఘాల వర్గాల్లో విషాదం నింపింది. పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన నిరంతరం పోరాడారు. ప్రజా సమస్యలపై గొంతెత్తుతూ, పేదల హక్కుల సాధన కోసం పలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన మేకల రవి మరణం పార్టీకి, ప్రజా పోరాటాలకు తీరని లోటని పలువురు పేర్కొన్నారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం!

- ●సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్
- ●ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: ప్రభుత్వ విప్ యెన్నం

కిష్టంపల్లి, నేటిధాత్రి:
రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హన్వాడ మండలం కిష్టంపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.
కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల అధ్యక్షుడు వి.మహేందర్, మహిళా అధ్యక్షురాలు నవనీత, టంకర కృష్ణయ్య యాదవ్, యాదిరెడ్డి, బొట్టు శ్రీను, చెన్నయ్య, డీజే రాజు, పాండు నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, అంజిలయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే
అరూరి రమేష్ నూతన వధూవరులకు ఆశీస్సులు

వరంగల్, నేటిధాత్రి: ప్రముఖ ఫ్లాషూట్ సంస్థ సీఈఓ ఓలేటి కార్తీక్–గాయత్రి వివాహ మహోత్సవం మండువ కోర్ట్ యార్డ్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

నడిరోడ్డుపై
మంచినీటి వృథా!

- ●అధికారుల కళ్లకు కనిపించడం లేదా?
- ●కాశీబుగ్గలో అరికట్టేవారేరి?

కాశీబుగ్గ, నేటిధాత్రి.
ప్రభుత్వ యంత్రాంగం ఓవైపు నీటిని పొదుపుగా వినియోగించాలని, ప్రతి నీటి బొట్టును కాపాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తుంటే.. మరోవైపు నడిరోడ్డుపై మంచినీరు వృథాగా పారుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కాశీబుగ్గలోని వివేకానంద కళాశాల ఎదురుగా సుధాకర్ హోటల్ ముందు పైపుల నుంచి నీరు వృథాగా ప్రవహిస్తోంది.
ప్రజలకు నీటి పొదుపుపై సూచనలు చేస్తున్న అధికారులు, మున్సిపల్ సిబ్బందికి రోడ్డుపై వృథాగా పోతున్న నీరు కనిపించడం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టడంతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారం పోగానే ఎర్రబెల్లికి గందరగోళం!

- ●కరువు పేరుతో రాజకీయాలు చేయాలనుకుంటున్నారు
- ●బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య విమర్శలు

వరంగల్, నేటిధాత్రి:
అధికారం కోల్పోయిన తర్వాత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గందరగోళానికి గురవుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య విమర్శించారు. ఐదేళ్లపాటు జిల్లాలో అధికారంలో ఉండి అభివృద్ధి చేయని వారు.. ఇప్పుడు కరువు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయాలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.
కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు పూర్తయ్యే వరకు వినియోగిస్తే ప్రజలకు ప్రమాదం ఉంటుందని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ ఆదేశాలు ఇచ్చిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కరువును కాంగ్రెస్‌కు అంటగడుతూ ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడం, కాలువలు, వరి పొలాల వద్ద ఆందోళనలు చేయడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు గతంలో తెలంగాణకు చేసిన నష్టాన్ని ప్రజలు మరిచిపోలేదని వ్యాఖ్యానించారు. ఎన్ని రాజకీయ ప్రయత్నాలు చేసినా తిరిగి అధికారంలోకి వస్తామనుకోవడం కలగానే మిగిలిపోతుందని సాంబయ్య పేర్కొన్నారు.

వర్ధన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి

వర్ధన్నపేట, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో వర్ధన్నపేట మండలం లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. అధికారులు శాస్త్రీయంగా తీసుకోవాల్సిన రిపోర్టులను తీసుకోకుండా వర్ధన్నపేట మండలాన్ని కరువు మండలాల్లో జాబితాలో చేర్చకుండా వారి అలసత్వాన్ని ప్రదర్శించారని వారు విమర్శించారు. మండలంలో కురువాల్సిన వర్షపాతం కంటే లోటు ఏర్పడ్డా కూడా వారు గ్రామీణ స్థాయిలో పర్యవేక్షించకుండా తమ రిపోర్టులను సమర్పించడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందని మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఏ ఒక్క చెరువు కూడా పూర్తిస్థాయిలో వర్షాకాలంలో నిండకుండా కరువు ఏర్పడిన కూడా ఇప్పటికిప్పుడు ఏ గ్రామంలో సందర్శించిన గ్రామాల్లో బోర్లు మరియు బావులు ఎండిపోయి ఇప్పటికే వేసిన పంటలు ఎండిపోతున్న వాటిని పండించుకోవడం కోసం రైతులు ఎన్నో కష్టాలు పడుతూ అరుగాలం శ్రమిస్తున్న కూడా అటువంటి శ్రమను అధికారులు గుర్తించకుండా ప్రభుత్వానికి ఏ విధంగా నివేదిక సమర్పించారు అనేది హాస్యాస్పదంగా మిగిలింది. గ్రామాల్లో ఉన్న అధికార పార్టీ నాయకులకు కనీసం గ్రామాల్లో పరిస్థితి తెలియడం లేదా వారు అధికారులకు వివరించి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే విధంగా పనిచేయకుండా ఎమ్మెల్యే మీద ఒత్తిడి లేకుండా కాళీ వారి పైరవోలు చేసుకుంటూ ఆఫీసుల చుట్టూ తిరుగుకుంటూ జేబులు నింపుకుంటున్నారు తప్ప రైతులకు మరియు ప్రజలకు న్యాయం జరిగే విధంగా పనిచేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని రేపు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరియు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళు తెరిచి ఎమ్మెల్యే మీద ఒత్తిడి తెచ్చి వర్ధన్నపేట మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చి రైతులకు న్యాయం చేసే విధంగా పనిచేయకపోతే వారికి పుట్టగతులు ఉండవని మహేందర్ రెడ్డి విమర్శించారు. రైతులు కష్టపడి పండిస్తున్న పంటలు ఎండిపోయి చెరువుల్లో నీళ్లు లేక ఇబ్బంది పడుతూ ఉంటే అటువంటి విషయాన్ని పట్టించుకోకుండా కాంగ్రెస్ నాయకులు పనిచేయడం ఏ విధంగా వారి మనస్సాక్షి ఒప్పుకుంటుందో వారే ఆత్మ విమర్శ చేసుకోవాలని మహేందర్ రెడ్డి అన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999